# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 17, జూలై 2023 | 16 పేజీలు


## భూ తగాదలలో మామను హతమార్చిన అల్లుడు



సంఘటన స్థలంలోని మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ పరుశురాం, ఎస్ఐ రంజిత్‌రెడ్డి

16లో...



వివరాలు 2లో..

### రెండవ పిఆర్‌సి కమిటీ

# నియామకమెప్పుడో?

- దశల వారీ ఆందోళనలకు సమాయాత్తం
- సీపీఎస్ రద్దుకు డిమాండ్
- పాలకుల వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి
- 1వ తేదీన వేతనాలు చెల్లించాలి
- పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

ప్రభాతవార్త, సూర్యాపేట : మొదటి పిఆర్‌సి గడువు ముగిసినా పూర్తి స్థాయిలో అమలు జరగలేదు. రెండవ వేతన సవరణ సంఘం నియామకం జరగలేదు. గత పిఆర్‌సిలో 22 నెలల ఆర్థిక ప్రయోజనం నష్టపోయారు. ఈ సారి నష్టం జరగకుండా ఉండాలంటే 1 జూలై, 2023 నుండి మధ్యంతర భృతి సాధించుకోవాలి. రాష్ట్రంలో ఉద్యోగుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. ఈ నేపథ్యంలో రెండవ పిఆర్‌సి కమిటీ వేయాలని, జూలై 1 నుండి ఐఆర్ మంజూరు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్దరించాలని, ఎన్ఇపి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ దశల వారీ ఆందోళనకు సిద్ధమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నందున వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆందోళనకు పిలుపునిచ్చింది. ఈ నెల 18, 19న మండల కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించాలని, ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు కేంద్ర చేపట్టాలని పిలుపునిచ్చింది. సెప్టెంబర్ 1న ఛలో హైద్రాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నారు. సమస్యల పరిష్కారంలో



### విద్యుత్ ఫైల్స్‌పై బహిరంగ చర్చకు

# సిద్ధం

- గ్రామాలతో రైతాంగం మోసం
- ఫ్లోరోసిస్ పాపం కాంగ్రెస్‌దే
- పవర్ హాలిడే ప్రకటించిన కాంగ్రెస్
- మంత్రి జగదీష్‌రెడ్డి

2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : విద్యుత్ ఫైల్స్ పై బహిరంగ చర్చకు ప్రభుత్వం సిద్దంగా ఉందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కొత్త, మాజీ బాస్‌ల ఫైల్స్ ఓపెన్‌కు సిద్ధమేనా అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పారదర్శకతకు కెసిఆర్ పాలన పెట్టిన పేరు అని ఇందులో ఎంత మాత్రం దాపరికం లేదని ఆయన స్పష్టం చేశారు. ఫైల్స్‌పై చర్చ జరగాలని సవాల్ విసిరిన పిసిసి నేత రేవంత్‌రెడ్డి మాజీ బాస్, తాజా బాస్ అని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు, వైఎస్ పాలనలో జరిగిన ఒప్పందాల ఫైల్స్‌పై బహిరంగ చర్చకు సిద్ధమా

## చినుకు పడితే చింత తీరేది

### ఆకాశంవైపు దిక్కులు చూస్తున్న అన్నదాతలు

నేరేడుచర్లటౌన్, ప్రభాతవార్త : గ్రీష్మతాపానికి బీటలు వారిన భూమి, తొలకరి వర్షం పలకరిస్తే పులకరించి పోతోంది, పులకరించిన భూమి సేద్యానికి అనువుగా మారిందని గ్రహించి ప్రతి వ్యవసాయ తరుణానికి ముందు రైతు పరవశించి పోతాడు. కానీ ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో రైతాంగం ఆందోళనలు చెందుతున్నారు. ఈ సంవత్సరం సాగర్ ప్రాజెక్ట్‌లో నీరు లేక సాగునీటి విడుదలపై ఎడమకాలువ రైతులకు ఆశలు సన్నగిల్లుతున్నాయి. దీనికి తోడు వర్షాలు సైతం సమృద్ధిగా కురవడం లేదు. అడపాదడపా వర్షాలు కురిస్తే భూములు దున్ని విత్తనాలు చల్లుకుందామంటే చిరు జల్లులు సైతం పడకోపోవడంతో





సాగునీటి కోసం ఎదురు చూస్తున్న నారుమడి

2లో..

## పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఎక్కడి చెత్త అక్కడే
- గ్రామాల్లో విజృంభిస్తున్న విష జ్వరాలు
- కొంత మంది గ్రామ సర్పంచ్‌లు డ్రైవర్లుగా మారుతున్న వైనం

శాలిగౌరారం, ప్రభాతవార్త : అసలే వర్షాకాలం కావడం దీనికి తోడు రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ గ్రామ పారిశుద్ధ్య కార్మికులు సమ్మె బాట పట్టడంతో నల్లగొండ జిల్లాలోని 844 గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్యం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో పలు గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో కొందరు గ్రామ సర్పంచ్‌లు ట్రాక్టర్లకు డ్రైవర్లు గా మారి ప్రైవేట్ కార్మికులతో రోజుకు రూ.800 ఇచ్చి పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై చెత్తను తొలగించి శభాష్ అనిపించుకుంటున్నారు. గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త పేరుకుపోవడంతో కొన్ని పల్లెలు కంపు కొడుతున్నాయి. దీంతో గ్రామ వాసులు ముక్కుకు గుడ్డను అడ్డం పెట్టుకోని తిరుగుతున్న వైనం



2లో..

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

మొదటి పేజీ తరువాయి

జిల్లాలోని ఆయా గ్రామాల్లో కనిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ గ్రామ పారిశుద్ధ్య కార్మికులు జూలై 6 నుండి సమ్మె బాట పట్టడంతో నల్గొండ జిల్లాలోని 844 గ్రామపంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో పలు గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో కొందరు సర్పంచ్‌లు ట్రాక్టర్లకు డ్రైవర్లుగా మారి చెత్త చెదారాన్ని తొలగిస్తున్నారు. ట్రాక్టర్ నడుపుతూ చెత్త తీసుకొని వెళ్లి డంపింగ్ యార్డుకు తీసుకెళ్లడం చేస్తున్నారు. అక్కడక్కడ ప్రైవేట్ కార్మికులతో పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై చెత్తను తొలగించి శభాష్ అనిపించుకుంటున్నారు. గ్రామాల్లో ఎక్కడ పడితే చెత్త పేరుకుపోవడంతో కొన్ని పల్లెలు కంపు కొడుతున్నాయి. దీంతో గ్రామ వాసులు ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టుకొని తిరుగుతున్న వైనం జిల్లాలోని ఆయా గ్రామాల్లో కనిపిస్తున్నాయి. పంచాయతీ అధికారులు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేస్తామని చెబుతున్నప్పటికి ప్రజలు ఆశించిన మేర పారిశుద్ధ్య పనులు జరగడం లేదని పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ సమ్మె మరికొన్ని రోజులు ఇలాగే నడిస్తే గ్రామాలు కంపు కొట్టే పరిస్థితులు తప్పేలా లేదని పలువురు భావిస్తున్నారు. నల్గొండ జిల్లా కేంద్రం మినహా ఇతర గ్రామాల్లో చెత్త సేకరణ, కాలువల్లో పూడికతీత పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు జరిగేలా చూడాలని కోరుతున్నారు. నల్గొండ జిల్లాలోని 844 గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రం చేయడం, నీటి గుంతల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నీటి ట్యాంకులను శుభ్రం చేయడం, మొక్కల పెంపకం వాటి నివారణ, వీధి దీపాలు, రోడ్లు శుభ్రం చేయడం, నీటి సరఫరా నివారణ తదితర కార్యక్రమాలను చేస్తుంటారు. అయితే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేపట్టడంతో ఆ పనులన్ని ఆగిపోయాయి. పారిశుద్ధ్య కార్మికులు గ్రామాల్లో సమ్మె చేపట్టడంతో ఆయా గ్రామాల్లో చెత్త చెదారం ఎక్కడికక్కడే దర్శనమిస్తుంది. ఒకటి రెండు రోజులు అక్కడక్కడ సర్పంచ్‌లు చొరవ తీసుకొని తాత్కాలిక కూలీలను పెట్టి కొంత మేర పనులు చేయించినప్పటికి ఆ తర్వాత వారికి సాధ్యం కాలేదు. పంచాయతీ కార్మికులు కూలీలను కలిసి తమ ఆందోళనకు మద్దతు ఇవ్వాలని కోరగా వారు రావడం మానేశారు. పారిశుద్ధ్య సమస్యలు ప్రజాప్రతినిధులు, అధికారులకు తలనొప్పిగా మారింది. మరో వైపు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## రెండవ పిఆర్‌సి కమిటీ నియామకమెప్పుడో?

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు పోరాటానికి సిద్ధమవుతున్నాయి. 30 జూన్, 2023న తెలంగాణ మొదటి పిఆర్‌సి గడువు ముగిసినప్పటికీ నేటికీ రెండవ పిఆర్‌సి కమిటీని నియమించలేదని ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రభుత్వంపై మండిపడుతున్నారు. గత రెండేళ్లుగా 1వ తేదీన వేతనాలు కూడా చెల్లించడం లేదని, ధనిక రాష్ట్రం, మిగులు బడ్జెట్ అంటూ గొప్పలు చెప్పుకోవడం తప్ప నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ప్రభుత్వానికి పట్టకపోవడం శోచనీయమంటున్నారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ప్రభుత్వం వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంటున్నారు. సప్లిమెంటరీ బిల్స్, సెలవు వేతనాలు, జీపీఎఫ్, టిఎస్‌జిఎల్ఐ క్లెయిమ్‌లు, పెన్షనరీ బెనిఫిట్స్, పిఆర్‌సి బకాయి బిల్లులు మాత్రం మంజూరు కావడం లేదని వాపోతున్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, బదిలీలు, పదోన్నతులు నియామకాల ద్వారా భర్తీ చేసి పండిట్స్, పిఇటి పోస్టులపై నెలకొన్న వివాదాన్ని త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని యుఎస్‌పిసి డిమాండ్ చేస్తుంది. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా 2004 జనవరి 1 తరువాత నియామకం అయిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చందాతో కూడిన జాతీయ పెన్షన్ పథకం అప్పటి ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. అనంతరం అధికారంలోకి వచ్చిన మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం వామపక్షాల వ్యతిరేకత కారణంగా పీఎఫ్, ఆర్‌డిఎ బిల్లును పార్లమెంట్‌లో పెట్టలేక దొడ్డి దారిన రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా సీపీఎస్ అమలు చేయించింది. దశాబ్దం తరువాత 2013, సెప్టెంబర్‌లో బిజెపి సహకారంతో యుపిఎ-2 ప్రభుత్వం పీఎఫ్, ఆర్‌డిఎ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడంతో ఎన్‌పీఎస్‌కు చట్టబద్ధత లభించింది. జాతీయ పెన్షన్ పథకం, కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఉద్యోగుల ఐక్య ఉద్యమాల ఉధృతికి దిగి వచ్చిన రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల నాటికి అధికార, ప్రతిపక్షాలన్నీ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకునే విధంగా దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు ప్రారంభం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా యుఎస్‌పిసి ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతున్నారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు, ఇతర శాఖల ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని కోరుతున్నారు. మోడల్ స్కూల్స్, గురుకుల, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే నిర్వహించాలంటున్నారు. భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్‌తో సమానంగా సీనియారిటీకి రక్షణ కల్పించాలంటున్నారు. అన్ని జిల్లాలకు డీఈవో పోస్టులు, నియోజకవర్గానికి డిప్యూటీ డీఈవో, ప్రతి మండలానికి ఎంఈవో పోస్టులు మంజూరు చేయాలి. 2021, మార్చి 22న ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభలో ప్రకటించిన విధంగా 5571 ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్) సమర్ధవంతంగా అమలు చేయాలి. జీవో 317తో స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను స్వంత జిల్లాలు, జోన్‌లకు బదిలీ చేయాలి. గురుకుల ఉపాధ్యాయులకు పనిభారానికి తగినట్లుగా వేతనాలు అమలు చేయాలి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను నిబంధనల మేరకు రూపొందించాలి. కెజిబివి, యుఆర్‌ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించాలి. పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రవేశపెట్టిన మన ఊరు – మన బడి పథకానికి సకాలంలో నిధులు మంజూరు చేయాలి. అన్ని పాఠశాలల్లో పథకాన్ని అమలు చేయాలి. పారిశుద్ధ్య కార్మికులను నియమించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని రూ. 8 లక్షలకు పెంచి పొదుపు మొత్తాలపై ఇచ్చే రాయితీని రూ. 3 లక్షలకు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యా రంగ పటిష్టత, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలి. మరెన్నో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆందోళనలు చేపట్టేందుకు సమాయత్తం అవుతుంది. ఉద్యోగులు, ఉపాధ్యాయులంతా దశల వారీ ఆందోళనలో పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరిపించాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని పోరాట కమిటీ నాయకులు కోరుతున్నారు.

### సమస్యల సాధనకు ఉద్యమించాలి: టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు, సిహెచ్. భిక్షం



ఈ నెల 18 నుండి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల సాధనకు దశల వారీ ఉద్యమం చేపడుతున్నందున ఐక్యంగా ఉద్యమించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలి. మండల, జిల్లా కేంద్రాల్లో చేపట్టే ఆందోళనల్లో భాగస్వామ్యం కావాలి. 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి. సమస్యలు పరిష్కరించేంత వరకు పోరు సాగించాలి.

## సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

బీబీనగర్, జూలై 16 ప్రభాతవార్త

యాదగిరిగుట్టలో ఈ నెల 18,19వ తేదీల్లో నిర్వహించే సిఐటియు జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోఆరరు. ఆదివారం కొండమడుగు మెట్టు వద్ద స్టెర్లింగ్ స్ట్రోనెక్స్ ప్రైవేటు లి. పరిశ్రమ వద్ద కార్మికులతో కలిసి ఆయన శిక్షణా తరగతులపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయన్నారు. ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందుతున్నాయన్నారు. కార్మిక చట్టాల అమలు కోసం చేయాల్సిన పోరాటాల తదితర అంశాలపై శిక్షణా తరగతుల్లో సుదీర్ఘంగా సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, పరిశ్రమ అధ్యక్షులు పలుగుల మునేశ్వర్‌రెడ్డి, నాయకులు పంజా అంజయ్య, బలబోయిన ల్యోమ్, పిఎస్.మాలిక్, పెంటబోయిన బాలరాజు తదితరులున్నారు.

## విద్యుత్ ఫైల్స్‌పై బహిరంగ చర్చకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

అని ప్రశ్నించారు. 1995 నుండి 2004 వరకు చంద్రబాబు పాలనలో, 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ పాలనలోని ఫైల్స్‌ను కూడా బహిర్గతం చేసి చర్చకు దిగుదామని మంత్రి జగదీష్‌రెడ్డి సవాల్ విసిరారు. 24 గంటల విద్యుత్ సరఫరాలో కాంగ్రెస్ దొరికిపోయిన దొంగ అని, ప్రస్తుతం ఎఐసిసిని రంగంలోకి దించి బుజ్జగింపు చర్యలకు దిగుతుందని దుయ్యబట్టారు. ఒక అబద్దాన్ని దాచేందుకు 100 అబద్దాలు ఆడుతున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని మంత్రి ఎద్దేవా చేశారు. దొంగ డ్రామాతో తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసే కుట్రలకు కాంగ్రెస్ తెర లేపిందన్నారు. 2014కు ముందు రేవంత్‌రెడ్డి కొత్త, పాత బాస్‌ల కాలంలో తీవ్ర తాగు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, గొంతు తడుపుకునేందుకు గుక్కెడు తాగు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఫ్లోరోసిస్‌కు కాంగ్రెస్సే కారణమన్నారు. సాగర్ ఎడమ కాలువ కింద ఎప్పుడైనా వరుసగా రెండు పంటలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర 2014కు ముందు ఉందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎడమ కాలువ కింద వరుసగా 16 పంటలకు నీళ్లిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధాన్యం ఉత్పత్తిలో రికార్డు నెలకొల్పామన్నారు. తెలంగాణ రైతులు చైతన్యవంతులని, వారి ముందు కాంగ్రెస్ పార్టీ జిమ్మిక్కులు చెల్లవన్నారు. ఏ మార్గంలో వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎదుర్కొనేందుకు ఈ ప్రాంత రైతాంగం సిద్ధంగా ఉందన్నారు. మూడు గంటల కరెంట్ అన్నందుకు కాంగ్రెస్‌ను నిలదీయాలన్నారు. విద్యుత్ కొనుగోలుపై కాంగ్రెస్ నాయకులకు ఎంత మాత్రం అవగాహన లేదన్నారు. ఎఐసిసి దిగి వచ్చినా రైతుల నుండి కాంగ్రెస్ తప్పించుకోలేదన్నారు. బహిరంగ చర్చకు రైతు వేదికలు, రచ్చబండలు వేదికలు కావాలన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి : గూడూరు

బీబీనగర్, జూలై 16 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు, కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా బిజెపి గెలువడం ఖాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. రాయరావుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు నాయకులు వివిధ పార్టీలకు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. అనంతరం గూడూరు నారాయణరెడ్డితో కలిసి బూత్ అధ్యక్షులు మెట్టు వినోద్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుయు నాషబోయిన సాయి, రాజేందర్, దర్శన్, మెట్టు వినోద్, కోట్ల శ్రీనివాస్, శివ, వెంకటేశం, శ్రీశైలం, రమేష్, సాయి, భాస్కర్, వెంకట్‌కుమార్, రాజు, క్రిష్ణ, బాలచందర్, పరుషరాములు తదితరులు ఉండగా, పార్టీలో చేరిన వారిలో గడ్డమీది కృష్ణ, బండ యాదగిరి, గద్దె శ్రీనివాసులు, కోట్ల శేఖర్, పండాల బాలశెట్టి, సుమన్, గీత, పావని, భవాని, శ్రీకాంత్, ప్రవీణ్, బాబు తదితరులున్నారు.

# చినుకు పడితే చింత తీరేది

మొదటి పేజీ తరువాయి

అనునిత్యం రైతన్నలు ఆకాశంవైపు దిక్కులు చూస్తూ కాలం గడుపుతున్నారు. బావులు, బోర్లు ఉన్న రైతులు నారుమళ్లకు పొలం తడుపడామనుకుంటే వేసవి కాలాన్ని మరిపిస్తున్న ఎండలు. తగ్గని ఉష్ణోగ్రతతో ఒక్క మడి కూడా తడవలేని దుస్థితి నెలకొంది. అయినా కూడా కొంతమంది రైతులు అక్కడక్కడ కష్టపడి నారుమళ్ళ పెంచుకుంటున్నారు. నారుమడికే నీరందని పరిస్థితి ఉండగా నాటు ఎలా పెట్టగలమని రైతులు ప్రశ్నార్థ కంగా చూస్తున్నారు. ఈ సంవత్సరం విపరీతమైన ఎండలు కాయడంతో భూమి ఇంకా వేడి తగ్గలేదు. దీనికి తోడు వర్షాభావ పరిస్థితులు. మృగశిర, ఆరుద్రకార్తెలు వెళ్లినా వర్షం జాడ కనిపించక అన్నదాతలు ఆందోళన చెందు తున్నారు. సుమారు గత 10 సంవత్సరాలుగా లేని పరిస్థితి ఈ సంవత్సరం వర్షాభావం నెలకొంది. ఒకవైపు తగ్గని ఉష్ణోగ్రతలు, మరొక వైపు సాగర్ ప్రాజెక్ట్‌లో నీరు లేకపోవడం, ఇంకొకవైపు వర్షాభావ పరిస్థితులు. దీంతో వానాకాలం పంటసాగుపై రైతులు తలలు బాదుకుంటున్నారు. ప్రస్తుత వానాకాలం పంట ఆలస్యమయ్యే సూచనలే అధికంగా కనిపిస్తున్నాయి. వరినాట్లు ఆలస్యమైతే పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఇపుడు వర్షాలు కురవకపోతే విత్తనాలు చల్లినా మొల కెత్తవని రైతులు వివారం వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వలన వాణిజ్య పంటల దిగుబడి సైతం తగ్గే ప్రమాదం ఉంది. ప్రతి సంవత్సరం జూలై నెలలో నారుమళ్లకు విత్తనాలుచల్లు తారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు అనుకూలంగా లేవు. జూలై 2వ వారం దాటినా వాతావరణ పరిస్థితులు సాగుకు అనుకూలంగా మారలేదు. గత 5సంవత్సరాలుగా సాగర్ ప్రాజెక్టుకు జూలై, ఆగస్ట్ నెలలోనే వరదలు వచ్చి నిండుతాయి. సాగర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురిసి కనీసం ఆగస్ట్ నెలలోనైనా ప్రాజెక్ట్‌నుండి సాగు నీరు వస్తుందని ఆయకట్టు రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు.



## గ్రామపంచాయితీ కార్మికుల భిక్షాటన

**నడిగూడెం, జూలై 16 ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఆదివారం గ్రామంలో భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా మండల సీపీఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ, గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధా కృష్ణ, మల్లెల వెంకన్నలు సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమ్మె చేపట్టి 10 రోజులు గడిచినా ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం అన్యాయమన్నారు. గ్రామాల్లో పనులు స్తంభించి పోయినప్పటికీ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్లు నాగరాజు, లచ్చయ్య, సుభాని, వెంకన్న, నాగభూషణం, మధు సూదన్, ఆంజనేయులు, వీరస్వామి, గురవమ్మ, కమలాకర్, రాములు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై ఇంటింటి ప్రచారం


**నడిగూడెం, జూలై 16 ప్రభాతవార్త**



ప్రకృతి వ్యవసాయంపై మండల కేంద్రమైన నడిగూడెంలో వ్యవసాయ సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి రైతు తమకున్న వ్యవసాయ భూమిలో అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. రైతుల ఇళ్లకు వెళ్లి ప్రకృతి వ్యవసాయ ప్రాధాన్యతను తెలియజేశారు. వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు వచ్చినందున పెట్టుబడులు పెరగడంతో రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. గత ఆరు దశాబ్దాలుగా రసాయన వ్యవసాయంతో భూసారం దెబ్బతిని అనేక మంది రోగాల పాలవుతున్నారన్నారు. కుటుంబ అవసరాల నిమిత్తం ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ఇళ్లలో పెరటి తోటలు పెంచుకోవాలన్నారు. భూసారం పెంచే ఎరువు జీవామృత ఉపయోగం, చీడపీడల నివారణకై కాషాయాల ద్రావణాల తయారీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా తాటికొండ సురేష్

**మునగాల, జూలై 16 ప్రభాతవార్త**



మున్నూరు కాపు సంఘం మునగాల గ్రామశాఖ అధ్యక్షుడిగా తాటికొండ సురేష్‌ను ఆదివారం ఆ సంఘ నాయకులు ఎన్నుకున్నారు. మండల బీసీ సంఘం మాజీ అధ్యక్షుడు కాసర్ల నర్సయ్య నివాసంలో జరిగిన సమా వేశంలో ఎన్నిక ప్రకియను నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యా చరణ కమిటీ ఎన్నిక, వంగవీటి రంగా విగ్రహ ప్రతిష్ట, స్మశానవాటిక పున రుద్దరణ, వంటి అంశాలపై చర్చించిన అనంతరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా కాసర్ల రంగన్న, గంధం అంజయ్య, సలహాదారులుగా పరమాత్ముల సత్యనారాయణ, కుందూరు నర్సయ్య, ఉపాధ్యక్షులుగా పసుపులేటి గోపి, గంధం సైదులు, ప్రధాన కార్య దర్శిగా శెట్టి గిరి, కోశాధికారిగా శాఖమూడి అప్పారావు, ప్రచార కార్య దర్శిగా తన్నీరు ఉపేందర్‌తో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**నూతనకల్ 16 ప్రభాతవార్త**

ఇటీవల మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన విడం లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల అనుసారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5000 వేల ఆర్థికసాయం ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు తాడూరి సైదులుగౌడ్ 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వాడపల్లి వెంకన్న, గురువయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో ఘనంగా బోనాలు మొక్కులు తీర్చుకున్న ప్రజలు

**నాగార్జునసాగర్, జులై 16, ప్రభాతవార్త**



: నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ హిల్ కాలనీలలో సాగర్ ప్రజలు బోనాలు పండుగ సందర్భంగా మొక్కులు తీర్చుకున్నారు. సుమారు 500 మంది బోనాలను ఎత్తుకొని జాతరగా బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగార్జున సాగర్‌లోని బాల భవన్ ఆధ్వర్యంలో మూడవ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ పిల్లల నృత్యానికి అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేసి పిల్లలను బోనాల జాతరకు ఒక కళారూపాన్ని అందించారు. బోనాల పండుగలకు పోతురాజు కూడా ఒక గొపన ఆకర్షణ అని పలువురు విశ్వసిస్తున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దవూర, జులై 16 ప్రభాతవార్త:**



తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు 11వ రోజు పెద్దవూర మండల గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కె.మంగారెడ్డి, మండల కార్యదర్శి పూరె ప్రభాకర్, మండల నాయకులు రమావత్ శ్రీను, పాల్తి రాజారావు, రమావత్ కృష్ణ, వెంకటయ్య, యాదమ్మ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నా న్నారు.

## గ్రామ పారిశుద్ధ్యంకోసం కృషి చేస్తున్న కార్యదర్శి

**నార్కట్‌పల్లి , జులై 16 ప్రభాతవార్త**

గత పది రోజులుగా గ్రామ పంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో గ్రామంలో ఎక్కడికక్కడే చెత్తచేదారం పేరుకుపోవడంతో నార్కట్‌పల్లి గ్రామ పంచియితీ కార్యదర్శి సుభానుద్దీన్ ఆదివారం తన స్వయం పర్యవేక్షణలో ప్రైవేటు కూలీలను పెట్టి శుభ్రం చేయించారు.గ్రామంలో పారిశుద్ధ్యం కోసం ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.వీలైనంత వరకు గ్రామంలో పారిశుద్ధ్య పనులను చేపట్టడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

**చౌటుప్పల్, జూలై 16 ప్రభాతవార్త**



చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ సభ్యుడు మూల సుదీర్ జన్మదినం సందర్భంగా నిరుపేద మహిళలకు సమకూర్చిన కుట్టు మిషన్లను ఆదివారం లయన్స్ భవన్‌లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా॥శ్వేతా ప్రియాంక, లయన్స్ అధ్యక్షులు కటికం ప్రశాంత్, సెక్రటరీ కొసనం రాంరెడ్డి, డిసి సభ్యులు ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, ఎండి.అతహర్‌పాషా, సిలివేరు మంగయ్య, వేముల నర్సింహా, సత్యానారాయణ, శ్రీనివాస్‌చారి తదితరులున్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రలోభాలకు లొంగరు

**బీబీనగర్, జూలై 16 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంతటి ప్రలోభాలకు గురి చేసినా లొంగరని రాయరావుపేట గ్రామ సర్పంచు బొర్ర సంతోష రమేష్ అన్నారు. రాయరావుపేట గ్రామంలో బిజెపి నాయకులు తప్పుడు సమాచారంతో రప్పించుకుని బిజెపిలో చేరినట్లు చెప్పుకుంటునా న్నరని, అది నిజం కాదన్నారు. కొంత మంది బిజెపి నాయకులు తమ బిఆర్ఎస్ కార్యకర్తలను తప్పుడు సమాచారంతో రప్పించుకొని బిజెపిలో చేరినట్లు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రలోభాలకు లొంగరన్నారు. బిజెపి తమ వైఖరిని వీడాలని హితవు పలికారు.

## గుజ్జలో జీవాల పెంపకం దారులకు పంపిణీ

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 16 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో పెంపకం దారులకు జీవాల పంపిణీ పథకంలో మంజూరు అయిన గొర్రెల యూనిట్‌ను ఆదివారం యాదవ సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవాల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన సిఎం కేసిఆర్‌కు, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలకు యాదవ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు మైల యాదవరెడ్డి, పశువైద్య అధికారి వెకన్న, గ్రామస్తులు బాలం నర్సింహా, బీరయ్య, లింగయ్య, పిచ్చమ్మ, నరసింహా, ఐలయ్య, బీరయ్య, మల్లయ్య, శంకరయ్య, కృష్ణ, శ్రీశైలం తదితరులున్నారు.

## మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవరకొండ,16జూలై,ప్రభాతవార్త:?**

దేవరకొండ పట్టణంలో 11 వార్డుకు చెందిన బిజెపి ఓబిసి మోర్చా దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చిలుకరాజు శ్రీను (46) అనే కార్యకర్త ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు.ఆదివారం దేవరకొండ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,28వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతి బిజెపి కార్యకర్త కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరి నరసింహ, ఉప్పల వెంకటేష్,జల్దా బాస్కర్ , చండీశ్వర్,రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, బహుదూర్ నాయక్, గంజి హరి, భిక్షం నాయక్; కాసుల శంకరయ్య, జింకల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ, విద్యాభివృద్దే లక్ష్యం

కోదాడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త


సమాజ సేవ, విద్యాభివృద్దే లక్ష్యంగా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సేవలందిస్తుందని అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య సుబ్బమ్మ ఫంక్షన్ హాల్లో అసోసియేషన్ 18వ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల చెన్నకేశవరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య పేద విద్యార్థులకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అందుకు తమ సహకారం అనిన విధాలుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుళ్ల చెన్నకేశవరావు, జోనల్ చైర్మన్ సముద్రాల అశోక్ మాట్లాడుతూ సమాజ సేవలో అసోసియేషన్ ముందంజలో ఉంటుందని, మరిన్ని సేవా కార్యక్రమాలు రూపొందించి సమాజ సేవే లక్ష్యంగా ముందుకు కొనసాగుతామన్నారు. అసోసియేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా 28 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న చిన్నారులు, మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు, గోళ్ల చంద్రయ్య, చారుగండ్ల రాజశేఖర్, ఒరుగంటి శ్రీనివాసరావు, కాంతారావు, చక్కా కృష్ణప్రసాద్, రంగారావు, లోకేష్, శ్రీనివాసరావు, గరిణె శ్రీధర్, అనంత చక్రవర్తి, డాక్టర్ భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలి

అనంతగిరి, జూలై 16 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎంపిపి చుందూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని త్రిపురవరం గ్రామశాఖ బిఆర్ఎస్ సమా వేశాన్ని ఆదివారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నిర్వ హించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేయాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం అదిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలకు వివరించా లన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. గ్రామంలో ప్రతి వార్డుకు ముగ్గురు ఇంచార్జిలను నియమించాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు చుందూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మట్టపల్లి పుల్లయ్య గౌడ్, ఎంపిటిసి కొత్త జానకి నారాయణరెడ్డి, గొట్టముక్కల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ పాపిరెడ్డి, మామిడి నర్సింహారావు, పట్టాల శ్రీనివాసరెడ్డి, వెంపటి రాము, పిచ్చుకల కోటయ్య, శ్రీను, పులి వీరేష్, సైదా పాల్గొన్నారు.



# శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కోదాడ టౌన్, జూలై 16 ప్రభాతవార్త

శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మాంసాహారం వద్దు శాఖాహారం ముద్దు అంటూ పట్టణంలో శ్రీ మహాలక్ష్మి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యానులు, శాఖాహారులు పట్టణంలో శాకాహారం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ మాంసాహారం వలన కలిగే నష్టాలను తెలుపుతూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ కరపత్రాలు పంచారు. జీవ హింస వద్దు శాకాహారం ముద్దు, మానవులంతా ఆరోగ్యంగా ఉండాలంటే శాకాహారం తీసుకోవాలన్నారు. అదే విధంగా ధ్యానంతోనే మనస్సుకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షులు కాటేపల్లి నర్సింహారావు, న్యాయ సలహాదారులు బండారు రమేష్‌బాబు, కార్యదర్శి చంద్రకాంత్, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణరెడ్డి, పైడిమర్రి శ్రీనివాసరావు, సభ్యులు జూపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ ప్రజల ఆర్థిక సహాయం

అనంతగిరి, జూలై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన శీలం ఏడుకొండలు ఇటీవల కామెర్లు, కిడ్నీ డయాలసిస్ వ్యాధితో బాధపడుతుండగా గ్రామ ప్రజలు అందరూ కలిసి అందించిన సహకారంతో వసూలు అయిన రూ. 50,470లను గ్రామ పెద్దలు శీలం ఏడుకొండలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుందూరు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వెంపటి వెంకటేశ్వరరావు, గద్దె రఘు, మాజీ నీటి సంఘం చైర్మన్ బుర్రా చిన్న వెంకన్న, కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు, శ్రీను, తుంగం రామాంజనేయులు, బుడిగె శ్రీకాంత్, కంటు వేణులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సహకారంతో గృహలక్ష్మి పథకంలో భాగంగా ఏడుకొండలు కుటుంబానికి ఇంటిని కేటాయించేందుకు కృషి చేసా_మని వారు హామీ ఇచ్చారు.



# గ్రామపంచాయితీ కార్మికుల భిక్షాటన

అనంతగిరి, జూలై 16 ప్రభాతవార్త




సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఆదివారం మండల పరిధిలోని వాయిల సింగారంలో పంచాయితీ కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధాకృష్ణ సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమ్మె చేపట్టి 10 రోజులు గడిచినా ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపక పోవడం అన్యాయమన్నారు. గ్రామాల్లో పనులు స్తంభించిపోయినప్పటికీ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ తదితరులు పాల్గొన్నారు.




# యర్రవరం బాల ఉగ్ర నర్సింహస్వామి ఆలయానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

కోదాడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని యర్రవరంలో గల ఉగ్ర బాల నరసింహస్వామి దర్శనం కొరకు ఈ నెల 17 నుండి ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ డి. శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఎంజిబిఎస్ నుండి యర్రవరం భక్తుల కొరకు హైదరాబాద్ నుండి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి రోజు ఉదయం 3:30 గంటలకు యర్రవరం నుండి హైదరాబాద్‌కు బస్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కోదాడ నుండి యర్రవరంకు పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ. 20 చార్జీ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 99592 26302 సంప్రదించాలన్నారు.

# కిట్స్ కళాశాలలో కన్వీనర్ కోటాలో నూరు శాతం సీట్లు భర్తీ

కోదాడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నేడు కేటాయించిన ఇంజనీరింగ్ మొదటి విడత కన్వీనర్ కోటా సీట్లలో 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కళాశాల మీద ఎవరెన్ని కుట్రలు, దుష్ప్రచారం ఉద్దేశ్యపూర్వకంగా చేసినా వాటిని ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా మా కళాశాలపై నమ్మకంతో మొదటి విడతలోనే కళాశాలను ఎంచుకుని నూరు శాతం సీట్లు భర్తీ కావడానికి సహకరించిన విద్యార్థినిలకు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కృష్ణారావు, నాగార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని బొడ్రాయికి జలాభిషేకం

కోదాడ టౌన్, జూలై 16 ప్రభాతవార్త



వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ ఆదివారం పట్టణ ప్రజలు బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం జలాభిషేకం నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో అన్నదాతలు, అన్ని వర్గాల ప్రజలు నిరాశతో ఉండడంతో పట్టణ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బిందెలతో నీళ్లు తీసుకువచ్చి జలాభిషేకాలు చేశారు. వరుణ దేవుడు కరుణించాలంటూ బొడ్రాయికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురవాలంటూ బొడ్రాయికి మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైదులు ప్రమీల శ్రీపతిరెడ్డి, పైడిమర్రి సత్యబాబు, నారాయణరావు, వెంకటనారాయణ, తోట శ్రీను, వట్టివేళ్ల రవీందర్‌రెడ్డి, చింతలపాటి సైదయ్య, ఇమ్మడి రమేష్, పందిరి సత్యనారాయణ, గరిడేపల్లి లక్ష్మణరావు, సుంకరి నాగయ్య, సన్నీరు వెంకయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వడ్డేపల్లి రవి

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*



తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రవి నియమితులయ్యారు. నియామకపత్రాన్ని పార్టీ ఆలిండియా ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వడ్డేపల్లి రవికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రవి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానన్నాడు. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వరక్మల భవనానికి, బ్రహ్మం గారి గుడి నిర్మాణానికి స్థలం ఇస్తా

*అడ్డగూడూరు 16 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఆదివారం జరిగిన విశ్వకర్మల మండల సమావేశంలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మల కోసం కమ్యూనిటి హాల్ భవనం, బ్రహ్మం గారి గుడికి స్థలం విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చారు. విశ్వకర్మలు ఎదుర్కోంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాల్లో విశ్వకర్మ సంఘాలు ఏర్పాటు చేసుకొని ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మండల అధ్యక్షుడు రాజుపేట శోభన్‌బాబు, స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు వెంకటచారి, పెగడపెల్లి వీరస్వామి, తోట వామనచారి, మారోజు వెంకటచారి, పలు గ్రామాల విశ్వకర్మలు పాల్గొన్నారు.

## చెత్త సేకరిస్తున్న సర్పంచ్

*తిరుమలగిరి 16 ప్రభాతవార్త*



మండలంలోని తొండ గ్రామంలో సర్పంచ్ నెమురుగొమ్ముల శాతవాహన రావు స్వయంగా ట్రాక్టర్ తోలుతూ ఆదివారం నాడు చెత్త సేకరిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వార్డు మెంబర్లు చెత్తను ట్రాక్టర్ డబ్బాలో వేస్తుండగా సర్పంచ్ ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలోని వార్డులు తిరుగుతూ చెత్త సేకరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వార్డు మెంబర్లు, సర్పంచ్ చేస్తున్న చెత్త సేకరణ పనులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*జాజిరెడ్డిగూడెం 16 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. ఆదివారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజన్ వ్యాధులపై సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజలకు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,16జులై,ప్రభాతవార్త:?*



వార్త దినపత్రిక 27వ వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన ప్రత్యేక సంచికను ఆదివారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆవిష్కరించారు. పత్రిక ముందుముందు మరిన్ని వార్షికోత్సవాలు జరుపుకోవాలని యాజమాన్యానికి, సిబ్బందికి రవీంద్ర కుమార్ అభినందనలు తెలిపారు. ఈ ఆవిష్కరణలో దేవరకొండ వార్త రిపోర్టర్ ముదిగొండ రామదాస్, చింతపల్లి వార్త రిపోర్టర్ అలీ, జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దావఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,16జులై,ప్రభాతవార్త:*



పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తుందని బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలో 4వ వార్డులో రూ.13లక్షలతో నిర్మించిన బస్తీ దవాఖానాను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమెల్యే మాట్లాడుతూ పేదల ప్రజలు బస్తీ దవాఖానా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్ మహ్మద్ రైస్, డిప్యూటి డిఎంహెచ్ఓ కృష్ణకుమారి, కమీషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, ప్రజా ప్రతినిధులు , స్థానికప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో నూతన సాంకేతికతను వినియోగించుకోవాలి

.... కెవికె

*త్రిపురారం,16జులై,ప్రభాతవార్త:*



రైతులకు అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని వ్యవసాయంలో అధిక లాభాలు పొందాలని శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞానకేంద్రంలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి 95వ ఆర్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం శాస్త్రవేత్తలు సాయికిరణ్; పల్లవి, రాము లమ్మలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయానుబంధ రండాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందిస్తున్న పలు రాయితీలను,అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.డ్రమ్ సీడర్‌తో నేరుగా వెదజల్లే పద్ధతిలో సమయం , డబ్బు ఆదా కావడంతోపాటు కూలీల కొరతను అధిగమించవచ్చన్నారు. అనంతరం వ్యవసాయ ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించాలి

*త్రిపురారం,16జులై,ప్రభాతవార్త:*



క్రీడలు దేహ దారుఢ్యంతో పాటు స్నేహ బంధాలను పెంపొందిస్తాయని, క్రీడలను ప్రోత్సహించాలని సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు మండల కేంద్రంలో త్రిపురారం గ్రామ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ క్రీడలను శీఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కామెర్ల జానయ్య, అనుముల వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసహాయం అందజేసిన ఎంపిపి

*కొండమల్లేపల్లి, జులై 16 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో స్థానిక హైదరాబాద్ రోడ్డునందు వినాయక నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఆర్‌టిసి ఉద్యోగి పగిళ్ల బుచ్చిబాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుత్ను విషయం తెలుసుకున్న స్థానిక ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి వారి నివాసంలో కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించారు. అనంతరం ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు తమ కార్యాలయంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆదివారం రోజున వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసి శీనందుకు ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డికి బుచ్చిబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, కందుల వెంకటరెడ్డి, వరికుప్పల శ్రీనివాస్, డీలర్ పాండు, పగిళ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎండి ఖధీర్ జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జులై 16 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మన కార్యాలయం-మన అందరి కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎండి ఖదీర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, సీనియర్ నాయకులు వస్కుల బక్కలయ్య, వరికుప్పల శ్రీనివాస్, ఎంపిటిసిలు రమావత్‌రాణిరాజు నాయక్, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, వెంకట్‌రెడ్డి, గుర్రపుతండా కాంగ్రెస్ నాయకులు రమావత్ సేవానాయక్, పెద్దిశెట్టి మహేంధర్, వేణు, రజినీకాంత్, యాదయ్య, పాండు నాయక్, కృష్ణ, నాగేంద్ర, శంకర్, రమేశ్, శివ, యాదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమర్తి పాఠశాలను కాపాడుకోవాలి

## విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామసందర్శన

*కట్టంగూర్, జూలై 16 ప్రభాతవార్త*




విద్యార్థులు లేరని మూసివేయబడుతున్న కట్టంగూర్ మండలంలోని కురుమర్తి గ్రామాన్ని ఆదివారం తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ నల్లగొండ వారు సందర్శించారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులతో సమావేశమై కురుమర్తి పాఠశాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ విద్యనందించే బాధ్యత నుంచి నుండి తప్పుకుని విద్యను ప్రయివేట్‌రంగానికి అప్పజెప్పాలని చూస్తుందన్నారు. అందువల్లనే పరిధి దాటి గ్రామగ్రామానికి ప్రయివేట్ పాఠశాలల బస్సులు వచ్చి విద్యార్థులను తరలిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. గతంలో కురుమర్తి జడ్పీహైస్కూల్ ఉంచాలని దాతలు పాఠశాల కోసం చేసిన దానాలన్నీ విలువలేకుండా పోయాయని, గ్రామంలో ప్రభుత్వ పాఠశాల మూతపడిన తర్వాత ప్రయివేట్ పాఠశాలలు ఇబ్బడిమబ్బడిగా ఫీజులన పెంచితే తీవ్రంగా ఇబ్బంది పడేది హరిజన, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలేనన్నారు. ఈకార్యక్రమంలో నల్లగొండ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు పి.వెంకులు, ప్రధాన కార్యదర్శి కె.రత్నయ్య, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.ఖుర్షీద్‌మియా, టి.వెంకటేశ్వర్లు, కె.వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*గరిడేపల్లి, జూలై 16 ప్రభాతవార్త*



మండలంలోని అప్పన్నపేట గ్రామశివారులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పాలకవీడు గ్రామానికి చెందిన పుట్ట వెంకన్న(45) మోటర్‌సైకిల్‌పై హుజుర్‌నగర్‌వైపుకు వెళ్తుండగా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామశివారులో ఎదురుగా వస్తున్న ట్రాలీ ఆటో ప్రమాదవశాత్తు డీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. చనిపోయిన వెంకన్నకు భార్య ఇద్దరు కుమారులున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసుకు ని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజుర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం : జడ్పీటిసి

*కట్టంగూర్, జూలై 16 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని కట్టంగూర్ జడ్పీటిసి తరాల బలరామ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని భాస్కర్లబావికి చెందిన భాషపాక సుమలతకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో మంజూరైన రూ.20వేల విలువైన సిఎం సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకుని ఆ కుటుంబాలపాలిట దేవుడయ్యా డన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాలడుగు హరికృష్ణ, మండల ఎంపిటిసిల ఫోరం గౌరవ అధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, ఎంపిటిసీలు బీరెల్లి రాజ్యలక్ష్మీ ప్రసాద్, నల్లమద ఈరమ్మ సైదులు, బెల్లి మహాలక్ష్మీ సుధాకర్, సర్పంచి చిన్నపాక పరశరాములు, ఉపసర్పంచి కత్తుల జ్యోతిదేవేందర్, వార్డుమెంబర్ కత్తుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో చేసిన కార్మికులు

*గరిడేపల్లి, జూలై 16 ప్రభాతవార్త*



సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలంటు మండల కేంద్రమైన గరిడేపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం ప ంచాయతీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు షేక్ యాకూబ్ మాట్లాడుతు 11రోజులుగా కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం చర్చలకు పిలవకపోవడం చాలా బాధాకరమన్నారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని జటిలం కాకూడదన్నారు. పంచాయతీలలో పనిచేసే కార్మికులు, సిబ్బంది నూటికి 80శాతం మంది అణగారిన వర్గాలకు చెందినవారేనని, వారి పరిస్ ్థతి కూడా ప్రభుత్వం అర్ధంచేసుకోవాలని కోరారు. రెక్కాడితే డొక్కాడని పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదన్నారు. పంచాయతీ కార్మికులకు కనీసం వేతనం 26వేలు ఇవ్వాలని, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు చట్టాలను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులందరకి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గోపగాని సత్యనారాయణ, జానయ్య, వెంకటేశ్వర్లు, రమేష్, మామిడి గోపయ్య, గంగయ్య, మహేష్, లింగమ్మ పాల్గొన్నారు.

# ఎన్నిక రాములు మృతి బాధాకరం

## ....ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చందంపేట,16జులై,ప్రభాతవార్త:?*



చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామానికి చెందిన ఎలుక రాములు మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్‌పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామంలో రాములు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.వారిలో మనోధైర్యాన్ని కలిగించారు. రాములు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య,పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి,రమావత్ మోహన్‌కృష్ణ, మర్ల శ్రీశైలం, బొడ్డుపల్లి కృష్ణ, వరికుప్పల యాదయ్య, నోముల లింగమయ్య, రాములు, రాజు, శివ, తదితరులు ఉన్నారు.

# బిజెపి నేతల టిఫిన్ బైఠక్

*డిండి, జూలై 16 ప్రభాతవార్త*



జాతీయ కమిటీ పిలుపుమేరకు మహాజన్ సంపర్క్' అభియాన్‌లో భాగంగా (టిఫిన్ బైఠక్) టిఫిన్ డబ్బా ఇష్టా గోష్టి చర్చ కార్యక్రమాన్ని ఆదివారం దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలం కె.జగౌరారం స్టేజీ వద్ద ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈసమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము వెంకటయ్య, జిల్లా యువమోర్చ ప్రధాన కార్యదర్శి పగిళ్ల సాగర్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్,యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నేనావత్ అంజి నాయక్, డిండి మండల అధ్యక్షులు వానం నరేందర్‌రెడ్డి, చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు దండేత్కర్ శ్రీనివాస్, డిండి మండల ఉపాధ్యక్షులు బొర్ర రాములు, రామకృష్ణ, డిండి మండల సోషల్ మీడియా కన్వీనర్ సోమిడి రాజు, మండల కార్యదర్శి పులిగల్ల వెంకటేష్ గోనబోయిన పల్లి బూత్ అధ్యక్షులు మాదారమోని ఆంజనేయులు పాల్గొన్నారు.

# బీఅర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

*హాలియా, ప్రభాతవార్త. జూలై 16:*

బీఅర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బీఅర్ఎస్లఓకి వలసలు కొనసాగు తున్నాయని బీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డిలు అన్నారు. అదివారం హాలియా మున్సిపాలిటీ అలీనగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బీఅర్ ఎస్ పార్టీ జెండానుఅ విస్కరించారు. అనంతరం అలీనగర్‌కు చెందిన సుమారు 50 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ ఎస్లఓ చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలకి అహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ చైర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి ఎన్నమల్ల సత్యం, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, చాపల సైదులు, జాని, అంజాద్‌ఖాన్, శ్రీరాములు, యాకూబ్, సర్వర్, చిరంజీవి, కొండల్, మారుతి, నవీన్, జావెద్‌ఖాన్, హబీబ్, సాయి, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఎఐటియూసి పోరాటాల ఫలితమే జీతాల పెంపు

*డిండి, జూలై 16 ప్రభాతవార్త*

ఎఐటియూసి చేసిన పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు పెంపు జరిగిందని ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈమేరకు ఆదివారం జరిగిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో 50వేలకు పైగా మధ్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నారని,వారికి 5,6,నెలలుగా పెండింగ్ బిల్లులు, తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, వారికి కనీస వేతనం, ఉద్యోగ, భద్రత కల్పించాలని,వారికి ప్రభుత్వమే గుడ్లు సప్లై చేయాలని,ప్రభుత్వ గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, మేస్ చార్జీలు 35 రూపాయలు చేయాలని, హక్కుల సాధనకోసం ఉద్యమాలను కొనసాగిస్తామని, ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు బి.లింగమయ్య, బలమురి లక్ష్మయ్య, సిగా అలివేలు,జాజాల అలివేలు, బి.రోజమ్మ, బి.జంగమ్మ, ఇద్దమ్మా, రసూల్ బేగం,జంగా చారి పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీ వ్యతిరేక ఉద్యమం ఉధృతం చేయాలి

### ..... అఖిలపక్ష కమిటి

*చండూరు/గట్టుప్పల్,16జులై,ప్రభాతవార్త:*

గట్టుప్పల ,పుట్టపాక మధ్యలో నిర్మించ తలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేయాలని ఫార్మా కంపెనీ అఖిల పక్ష పోరాట కమిటి నిర్ణయించిందని కన్వీనర్ కర్నాటి మల్లేషం అన్నారు. ఆదివారం గట్టుప్పల్లో జరిగిన అఖిల పక్ష సమావేశంకు ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లా శివశంకర్మాట్లాడుతూ పచ్చని పల్లెలో కాలుష్యకారకమైన ఫార్మా కంపెనీ నిర్మాణాన్ని అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. కాంతి ఫార్మా కంపెనీ అక్రమ అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఫార్మాకంపెనీలకోసం ప్రభుత్వం ముచ్చర్ల లో స్థలాలు కేటాయించిందని కంపెనీ అక్కడ పెట్టుకోవాలని సూచించారు పార్మాకంపెనీ కాలుష్యంవల్ల చేతి వృత్తులు దెబ్బతినడంతో పాటు ప్రజలు అనారోగ్యబారిన పడతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడుతూ కాంతి ఫార్మా కంపెనీ తనపై చేస్తున్న అసత్య ఆరోపణలపై పరువు నష్టం కేసు వేయనున్నట్లు చెప్పారు. ప్రజలం దరినీ సమీకరించి ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. పుట్టపాక సర్పంచ్ సామల బాస్కర మాట్లాడుతూ రేపటినుండి రిలే నిరాహార దీక్షలు



ఫార్మా బాధిత అన్ని గ్రామాలలో చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టు భీమగాని మహేష్‌గౌడ్, సిపిఎం నాయకులు చాపల మారయ్య, ఎండి రబ్బాని,సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్,శీరాపోలు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు సామల యాదయ్య, భీమగాని మల్లేషం నూర్ మహ్మద్, సుక్క కృష్ణ, రైతు బంధు అధ్యక్షుడు ఎం.సత్తయ్య, అమరేందర్, పెట్టుగాళ్ల అంజయ్య, పాషఖాన్, కర్నాటి అబ్బయ్య, పెద్దగాని రాఘవేంద్ర, రమేష్, ఖమ్మం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో టిఫిన్ డబ్బా బైఠక్‌లు

*చండూరు రూరల్,16జులై,ప్రభాతవార్త:*

చండూరు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు అన్ని నియోజకవర్గాలలో టిఫిన్ డబ్బా బైఠక్ ఇష్టాగోష్టి కార్యక్రమంలో భాగంగా మునుగోడు నియోజకవర్గ సమావేశం బంగారు గడ్డ ఆరో కృప వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఇష్టా గోష్టిలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది.అన్ని మండలాల్లో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిఓం గౌడ్, సీనియర్ నాయకులు బొబ్బల మనోహర్‌రెడ్డి, భవనం మధుసూదన్‌రెడ్డి, మేకల సదుర్శన్‌రెడ్డి, సెన్సార్ బోర్డు సభ్యులు సోమ నరసింహ, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి, జిల్లా కార్యవర్గ



సభ్యులు కాసాల జనార్ధన్‌రెడ్డి, ఏనుగు వెంకట్‌రెడ్డి, కొత్తపాటి సతీష్, పిస్నింటి నరేందర్‌రెడ్డి,ఇరిగి ఆంజనేయులు, మాదగోని నాగార్జున, పందుల సత్యంగౌడ్, ముదిగొండ ఆంజనేయులు, రాపోలు గోపినాథ్, కర్నాటి రవితేజ,చిలువేరు దుర్గయ్య, వీరేశం,మన్నెం ప్రవీణ్, కంపె దుర్గయ్య, నియోజకవర్గ స్థాయి బిజెపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యం పెంపుకోసం పాటుపడాలి

*నార్కట్‌పల్లి , జులై 16 ప్రభాతవార్త*




కార్పొరేట్ పాఠశాలల నుండి బడ్జెట్ పాఠశాలలను రక్షించుకోవడం కోసం ఉన్నత విలువలతో కూడిన విద్యాబోధన చేసి వారి నైపుణ్యాలను పెంపొంది దించాలని ఆకాంక్షించారు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాస్.ఆదివారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఏర్పాటు చేసిన ట్రస్మా మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో ట్రస్మా జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య, మండల శాఖ అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి, అరుణ్ లాల్, ముద్దం నర్సింహ్మ,ఖమ్మంపాటి ఆంజనేయులు, బీపంగి అశోక్ కుమార్, రాధిక , మ్యాగీ జాయ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

*నార్కట్‌పల్లి , జులై 16 ప్రభాతవార్త*

వార్తా దినపత్రిక వార్షికోత్సవ సంచికను ఆదివారం నార్కట్‌పల్లి మండలంలోని తన క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తాపత్రికల్లో వచ్చే కథనాలు సమాజానికి నిజాలు తెలిపేలా ఉండాలని అన్నారు.వార్తా పత్రికలో వచ్చే వార్తలు సమాజానికి నిజాన్ని తెలియజేస్తాయని ఆయన అన్నారు. అభివృద్ధిని ప్రజలముందు ఉంచుతాయని అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు నాయకులు పుల్లెంల ముత్తయ్య, బానాల భాస్కర్‌రెడ్డి, సైదులు, సత్తయ్య,బండారు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ధరఖాస్తు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :*

మహాత్మా జ్యోతి బా పూలే బిసి గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలోని బిసి గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు బాలుర, బాలికల నుండి ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి యం.షకీనా తెలిపారు. అడ్మిషన్‌లకు బిసి గురుకుల డిగ్రీ కళాశాల నాగార్జునసాగర్, బిసి గురుకుల పాఠశాల ఎస్‌బి జూనియర్ కళాశాల భవనం, సూర్యపేట బిసి గురుకుల పాఠశాల టిడిఆర్ పాలిటెక్నిక్ భవనం, బీబీ నగర్ ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు. ఆయా కళాశాలల్లో బిఏ, బికాం, బిఎస్సి విభాగాల్లో అడ్మిషన్‌లు పొందవచ్చన్నారు. విద్యార్థులందరికి ఉచిత హాస్టల్ సౌకర్యంతో ఉత్తమ విద్యాబోధన అందించనున్నట్లు తెలిపారు.

## విద్యార్థుల పోరాట ఫలితమే జూనియర్ కళాశాల

*నార్కట్‌పల్లి , జులై 16 ప్రభాతవార్త*



పేద విద్యార్థుల ఎన్నో ఎండ్ల కలగా మిగిలిన నార్కట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదీ రాందేవ్. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ 2017 నుండి నార్కట్‌పల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధుల దృష్టికి తసుకువెళ్ళి పెద్దఎత్తున ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు చేపట్టి పోలీసుల అరెస్టులకు భయపకుండా కొట్లాడితే వచ్చిన కళాశాల నిజంగా విద్యార్థుల విజయం అని అన్నారు.కళాశాలతో పాటు విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ వసతి కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఉద్యమంలో భాగమయిన ప్రతీ ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.





## రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, జూలై 16 ప్రభాతవార్త :*



నకిరేకల్ మున్సిపాలిటిలోని ప్రధాన రహదారి విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధికారులను కోరారు. ఆదివారం రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మెయిన్ సెంటర్‌లో జంక్షన్ ఏర్పాటు, తిప్పర్తిరోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం పట్టణంలో జరుగు అభివృద్ధి పనులపై స్థానికులతో మాట్లాడారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## కోలాహలంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*నకిరేకల్, జూలై 16 ప్రభాతవార్త :*



నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక పాఠశాలలో కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువు లను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులంతా ఒక్కచోటకు చేరి ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పోతుల గోపాల్, శంకరయ్య, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు నర్సింహ్మారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరారెడ్డి, కమలమ్మ, బాయమ్మ, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా అదరిస్తే మీఇంటి సేవకుడిగా పని చేస్తా: ఏకే పౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త. జూలై 16:*



ప్రజలు అదరించి ఎమ్మెల్యేగా అశీర్వదిస్తే మీ ఇంటి సేవకుడిగా పని చేస్తానని ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్‌కుమార్ అన్నారు. అదివారం సాగర్ ప్రజాక్షేత్రంలో అనిల్ పుష్కర కాల ప్రజా స్రావన పరిచయ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో గత 12 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృసి చేస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు హాలియాలోని శ్రీ మహారాజ శివాజీ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనం తరం చర్మకారుల చేతుల మీదుగా నియోజకవర్గ మేనిఫెస్టోను విడుదల చేయించారు. కార్యక్రమంలో ముత్తయ్య, యువకులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే



## మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే భగత్

**త్రిపురారం, 16 జులై, ప్రభాతవార్త:** పల్లెల సత్వర, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని, అందులో భాగంగానే తండాలను, గూడాలను ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేసిందని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మన ఊరు, మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కాపువారిగూడెం, లచ్చుతండా, కుంకుడుచెట్టు తండా, రాగడప తదితర గ్రామాలలో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాపువారిగూడెం, లచ్చుతండాలలో రూ. 40లక్షల ఇజిఎస్ నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయితీ భవనాలకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా ఆయా గ్రామాలలో సుమారు రూ. 60లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా, విద్యుత్, రోడ్లు తదితర సమస్యలను అడిగి తెలుసుకుని సంబందిత అధికారులకు వాటి పరిష్కారానికి తగుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా తండాలలో ఇటీవల పంపిణి చేసిన పోడు భూమలు అర్హులైన రైతులకు పట్టాలు అందకపోవడంపై ఆయన దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, టిఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు నరేందర్, పామోజు వెంకటాచారి, ఏఈలు రవీందర్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, సర్పంచులు ధనవత్ హంజి, మంగ్లా నాయక్, సుశీల్ నాయక్, మంగత్తానాయక్, దాసరి అడవయ్య, రేవూరి వెన్నెల, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ తిక్కనబోయిన నాగరాజు, నాయకులు రామచంద్రయ్య, జానయ్య, మడుపు వెంకటేశ్వర్లు, మాద ధనలక్ష్మి, రాయనబోయిన వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, ఇండ్ల నాగరాజు, రవినాయక్, రేవూరి కోటయ్య, సైదులు యాదవ్, కలకొండ వెంకటేశ్వర్లు, ఎమ్మార్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, శ్యాంసుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి జూలై 16 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదాద్రీషుని సేవలో ప్రముఖులు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదాద్రిభువనగిరి జిల్లా యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం అనేక మంది భక్తులు దర్శించుకోగా వీరిలో ప్రముఖులు కూడా అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వీరిలో యూ.ఎస్ భారత కన్సూలేట్ జనరల్ శ్రీకర్‌రెడ్డి ఐఎఫ్ఎస్, డైరెక్టర్ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ శశాంక్ గోయల్ ఐఏఎస్ దర్శించుకోగా ఎస్‌జీకే కిషోర్ ఐఏఎస్‌లు దర్శించుకుని ఉదయం శ్రీస్వామి వారికి సుదర్శన నరసింహ హోమం జరిపించారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అర్చకస్వాములు ఆశీర్వచనం అందజేశారు.







# బిఆర్ఎస్ పాలనలో విద్యకు అధికప్రాధాన్యత



**మఠంపల్లి జూలై 16 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బక్కమంతులగూడెంలో కస్తూరిబాగాంధీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని, అన్ని గురుకులాలను కూడ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారని, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 11 గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు. మన ఊరు, మన బడి పథకం ద్వారా పాఠశాలలో మౌలికసదుపాయా ల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాలకు ఇటీవల తన సూచనల మేరకు గుండా బ్రహ్మారెడ్డి ఎన్‌జివోల ద్వారా రూ. 25 లక్షల నిధులు సేకరించి పాఠశాలను ఆధునీకరించడం జరిగిందని, వీలైనన్ని నిధులు సేకరించి పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. అనంతరం పాఠశాలలో ప్రతిరోజు మెను, విద్యాబోధన, టీచర్ల హాజరును పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్య క్రమంలో పాఠశలలవిద్యార్థులు తదితరులు పాల్గొన్నరు.

# మూడు గంటల కరెంటు వద్దు... మూడు పంటలు పండించే 24 గంటల కరెంటే ముద్దు

**-ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా**

**రాజాపేట ప్రభాతవార్త :** 24 గంటలు ఉచిత విద్యుత్ వ్యవసాయాన్ని ఓ పండుగలా మార్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో రైతులు ఆనందంగా ఉన్నారని, కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అంటూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, మాకు మూడు పంటలు కావాలి, 24 గంటల ఉచిత విద్యుత్ ఉండాలి, అంటూ రాజాపేట మండలం పాముకుంట రైతు వేదిక భవనంలో ఆదివారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సమక్షంలో యావత్ రైతాంగం నినదించింది. 24 గంటల కరెంటుకు మద్దతు తెలుపుతూ, కాంగ్రెస్ 3 గంటల కరెంటు ప్రతిపాదనలను వ్యతిరేకించారు. సమర్ధిస్తూ రైతులు చేతులు పైకెత్తి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి ఈ సందర్భంగా తమ తీర్మానాన్ని తెలిపారు.

# చిలకరాజు శ్రీను మృతి బాధాకరం : ఎమ్మెల్యే

**దేవరకొండ, 16 జులై, ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలోని 11 వార్డుకు చెందిన చిలకరాజు శ్రీను ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలో అతని నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి. ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారిలో మనోధైర్యాన్ని కలిగించారు. ఈ సందర్భంగా శ్రీను ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ, తౌఫిక్ ఖాద్రి, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, ఒడపల్లి యాదగిరి, రెవెల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట సుందరీకరణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## నూతన జంక్షన్ ఫౌంటైన్ ను ప్రారంభించిన మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట, జనవరి 16ప్రభాతవార్త:** సూర్యాపేట, జనవరి 16ప్రభాతవార్త: నూతన జంక్షన్ ఫౌంటైన్ ను ప్రారంభించిన మంత్రి జగదీశ్ రెడ్డిసూర్యాపేట పట్టణ సుందరికరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.

పట్టణంలోని చౌరస్తాల అభివృద్ధిలో భాగంగా అభివృద్ధి చేసిన పిఎస్సార్ సెంటర్ నూతన జంక్షన్ గ్రీనరీ ఫౌంటెన్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రెండు కోట్ల రూపాయలతో చేపట్టిన జంక్షన్ల అభివృద్ధిలో భాగంగా పిఎస్సార్ సెంటర్ లో నూతన జంక్షన్ ను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరసలో ఉందన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములై సూర్యాపేటను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ పి రామానుజుల రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక రుగ్మతలను రూపుమాపుతాయి

**విద్యార్థి యువతలో శారీరక సౌష్టవంతో పాటు ధైర్యాన్ని పెంపొందిస్తాయి**
**'క్రీడా స్ఫూర్తితో అనేక విజయాలు సాదించొచ్చు'**
**క్రీడా కారులను ప్రోత్సాహించేందుకే క్రీడా ప్రాంగణాల ఏర్పాటు'**
**అందులో భాగమే కిట్ల పంపిణ మంత్రి జగదీష్‌రెడ్డి..**



**సూర్యాపేట, జనవరి 16ప్రభాతవార్త:** సూర్యపేటలో నియోజకవర్గ స్థాయి జీ జే ఆర్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి'పాల్గొన్న యం ఎల్ సి యం సి కోటిరెడ్డి,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సోమా భరత్ కుమార్, మున్సిపల్ ఛైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, మంత్రి జగదీష్ రెడ్డి తనయుడు వేమన్ రెడ్డి తదితరులు క్రీడలు మానసిక రుగ్మతలను రూపు మపుతాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థి యువతలో శారీరిక సౌష్టవంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. క్రీడలకు దూరం అయినందునే అనేక అనర్ధాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.నియోజకవర్గ స్థాయి జి జె ఆర్ కప్ క్రీడా పోటీలను ఆదివారం రోజున ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి యువతలో క్రీడా స్ఫూర్తిని ఇనుమడింప చేసేందుకే గ్రామీణ స్థాయి మొదలు నియోజకవర్గ స్థాయివరకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసిందని ఆయన వెల్లడించారు. అందుకు కొన సాగింపుగా తాను సొంతంగా క్రీడా కిట్లు అందజేస్తున్నాన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో యం ఎల్ సి యం సి కోటిరెడ్డి,రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సోమా భరత్ కుమార్,మున్సిపల్ ఛైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ జి జే ఆర్ కప్ క్రీడా పోటీల నిర్వాహకులు మంత్రి జగదీష్ రెడ్డి తనయుడు గుంటకండ్ల వేమన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



**చివ్వెంల జనవరి 16ప్రభాతవార్త:** ఈనెల 24న జరగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల సర్వసభ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత కలెక్టరేట్ నూతన భవనం,జిల్లా పోలీస్ అధికారి కార్యాలయం, ఇంటిగ్రేడ్ మార్కెట్, ప్రభుత్వ వైద్య కళాశాల సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మురుగునీరు శుద్ధ కేంద్రంతో పాటు మరికొన్ని అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించనున్నారు. సూర్యాపేట జిల్లాకు కాలేశ్వరం జలాలను అందించిన సీఎం కేసీఆర్ సభకు ప్రజలు వేలాదిగా తరలివచ్చి ధన్యవాదాలు తెలుపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు,ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ సోమా భరత్,రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి,ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్, జడ్పీటిసి సంజీవ నాయక్, వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జూలకంటి జీవన్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ మారినేని సుధీర్ రావు, మాజీ ఎంపిపి రౌతు నరసింహారావు, గ్రామ సర్పంచ్ జూలకంటి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతా – ఎమ్మెల్యే

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమయ్యింది**



**నార్కట్‌పల్లి , జులై 16 ప్రభాతవార్త :** నా స్వగ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం మండలంలోని తన స్వగ్రామం బ్రాహ్మణ వెల్లెంలలో రూ.1.20 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు మరియు పలు సంఘాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలకు ఆయన జిల్లా జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడుతూ తన రాజకీయ పునాదులు వేసిన బ్రాహ్మణ వెల్లెంల గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని ఆయన అన్నారు.గ్రామంలో ఎక్కడా కూడా మట్టి రోడ్డు లేకుండా చేయాలని సంకల్పించానని, మీ ఇంటి మనిషిగా మీ బిడ్డగా కష్టసుఖాల్లో ఎప్పటికీ తోడుంటానని అన్నారు.పుట్టిన ఊరు కన్నతో సమానం కాబట్టే రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఆయన అన్నారు.తాను పార్టీ మారకపోతే ఈ అభివృద్ధి సాధ్యమయ్యేది కాదని ఆయన అన్నారు.ఇచ్చిన మాట నెరవేర్చే సమర్థత కేసీఆర్‌కు మాత్రమే ఉందని ఆయన అన్నారు.ఉదయసముద్రం ప్రాజెక్టును ప్రారంభించాకే మళ్ళీ ఓట్లు అడుతానని ఇచ్చిన హామీని నెరవేర్చానని అది ముఖ్యమంత్రి సహకారంతోనే పూర్తయ్యిందని, మనకు ముఖ్యమంత్రి సహకరాం ఎల్లవేళలా ఉంటుందని పార్టీకి, కేసీఆర్‌కు , మాకు అండగా ఉండాలని ప్రజలను కోరారు.అడిగినవే కాకుండా అడగనివి కూడా మంజూరు చేశామని, వివిధ సంఘాలకు ఆత్మగైరవ భవనాలను నిర్మిస్తున్నామని, పాఠశాలల అభివృద్ధి, రోడ్లు, సైడ్ డ్రైనేజీలతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అండతో చేపడతామని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వర్షాలు కురియాలని కప్ప కాముడు



**సంస్థాన్‌నారాయణపురం, జూలై 16 ప్రభాతవార్త**

వర్షాలు కురియాలని ఆకాంక్షిస్తూ అల్లందేవిచెర్వు గ్రామంలో వర్షాలు కురియాలని మహిళలు పెద్ద ఎత్తున కప్ప కాముడు ఆడారు. గ్రామంలో ఊరేగింపు నిర్వహించి కాముడుని హోళీ ఆటలు ఆడుతూ గ్రామ దేవతను పూజించి మహిళలు నీళ్ల బిందెలతో బొడ్రాయికి నీల్లు పోసి వర్షాలు కురియాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సుర్వి యాదయ్య, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# 10 నెలల బాబు వైద్యఖర్చుల నిమిత్తం 30వేల ఆర్థిక సహాయం : హెల్పింగ్ హ్యాండ్స్



**దేవరకొండ,16జులై,ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో జంగాల కాలనీకి చెందిన నల్ల విజయ్,లోఇ్మకి 10నెలల క్రితం బాబు జన్మించాడు. కాగా గత 5నెలల క్రితం బాబుకు బ్రెయిన్ వ్యాధి, కిడ్నీవాపు రావడంతో వైద్య చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌లోని నీలోఫర్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. రెక్కాడితేగాని డొక్కాడని స్థితిలో ఉన్న వారు ఉండటం, వారివద్ద ఉన్న డబ్బులుమొత్తం ఖర్చు అవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తన కుమారుడిని ఎలాగైనా రక్షించుకోవాలని దాతల సహకారంకోసం ఎదురు చూస్తుండగా,వారి దుస్థితి తెలుసుకుని మానవత్వంతో హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు వైద్యం కోసం రూ.30వేల రూపాయల నగదును ఆదివారం నీలోఫర్ హాస్పిటల్‌కు వెళ్లి వారికి అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వారు ఆర్థిక సహాయం చేసినందుకు బాధితులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ సభ్యులు అన్వేష్‌రెడ్డి, సాయి చంద్రగౌడ్, ఏలే రిషి, పూర్ణచందర్,అంజి, వంశి, ఉన్నారు.

# చౌటుప్పల్ ఈద్గాలో హరితహారం



**చౌటుప్పల్, జూలై 16 ప్రభాతవార్త**

హరితహారంలో భాగంగా చౌటుప్పల్ ఈద్గాలో ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు దండ అరుణ్‌కుమార్, షాదీఖానా ఛైర్మన్ ఎండి.ఖలీల్, ముషీర్, జమీర్, చోటేబాబా, కదీర్, జమీర్, ఇబ్రహీం, గోరెమియా, ఖరీం, మున్సిపల్ అధికారులు రేణు కుమార్, జవాన్లు నరసింహా, అంజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# కేంద్రప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి : బిజెపి ఇంటింటి ప్రచారం

**త్రిపురారం,16జులై,ప్రభాతవార్త:**

బిజెపి ఆధ్వర్యంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ఇంటింటి ప్రచారాన్ని ఆదివారం అంజనపల్లి గ్రామంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సమర్థపు నరసింహ, కొప్పు సోమయ్య, రామకృష్ణ, మహేష్, శ్రీనివాస్, హుస్సేన్, కళ్యాణ్, బ్రహ్మతేజ, తిరుమలేష్, శివ తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ పటిష్టతకు అందరూ కృషి చేయాలి

### -గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేస్తాం..అత్మీయ ఐక్యవేదికలో తీర్మానం

*మిర్యాలగూడ క్రైం, జూలై 16 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ పటిష్టత, విజయం కొరకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అదివారం స్థానిక ఫంక్షన్‌హాల్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన మిర్యాలగూడ నియోజకవర్గ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యకార్యకర్తల అత్మీయ ఐక్యవేదిక సమావేశంలో అయన మాట్లాడుతూ కానుక ఎమ్మెల్యే భాస్కర్‌రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా, ప్రలోభాల గురి కాకుండా ఇబ్బందులనదిగమించి ఈ ఒక్క నాయకుడు కార్యకర్త పార్టీ మారకుండా నికార్సైన అయన సీనియర్లను గౌరవించే కార్యకర్తలే పార్టీలో ఉన్నారని, వారి సహకారంతో పార్టీ విజయం సాధిస్తుందన్నారు. కెసిఅర్ ప్రభుత్వం చెప్పే మాయ మాటలను నమ్మకుండా, హామీ అమలులో విఫలమైన ప్రభుత్వ విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్నారు. ఇక్కడ ప్రజల అకాంక్షల మేరకు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కానుకగా ప్రతి గడపకు గోడ గడియారాలు పంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవశ్యకతను నివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, పాదిల శ్రీనివాస్, ఎంపిటిసి ఇజ్రాయిల్, నాయకులు ఎల్లారెడ్డి, సారెడ్డి శంకర్‌రెడ్డి,





పాతూరి ప్రసాద్, మహబూబ్‌అలీ, అబ్దుల్లా, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, రామకృష్ణ, సర్పంచులు, ఎంపిటిసిలు,, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, మాజీ కౌన్సిలర్లు, రైతులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా, రైతుబంధులకు దరఖాస్తులు చేసుకోవాలి

### -మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్

*మిర్యాలగూడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త*

ఈనెల 10 నుండి అగస్టు 5వ తారీఖు లోపు ప్రభుత్వం అందించే రైతు భీమా, రైతు బంధు పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్ తెలిపారు. జూన్ 18వ తారీఖు లోపు నూతనంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాల లోపు వయసున్న ప్రతి రైతు తమ పట్టాదారు పాస్ పుస్తకం, అదార్‌ కార్డు, నామిని అదార్‌కార్డు జీరాక్స్ పత్రాలతో అందుబాటులో ఉన్న వ్యవసాయ విస్తరణాధికారి లేదా మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి రైతులే స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమె వెంట ఎఇఒలు అజ్మీరా సైదులు, షఫీ, స్వప్నరెడ్డి, రమేష్, హిమబందులున్నారు.



# గ్రామపంచాయితీ కార్మికుల బైక్ ర్యాలీ

*పెన్‌పహాడ్, జూలై 16 ప్రభాతవార్త*

గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 11వ రోజు కొసాగింది. ఆదివారం మండల పరిధిలోని అన్నారం, నారాయణగూడెం, నాగులపాడు, దోసపహాడ్, అనాజిపురం, అనంతారం, పెన్‌పహాడ్ గ్రామాల్లో కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయినా ఏ ఒక్క కార్మికుడిని కూడా రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ప్రమాద భీమా రూ. 10 లక్షలు ఇవ్వాలన్నారు. జీవో 51 రద్దు చేసి జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించి వారిని



పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి నర్సయ్య, రణపంగ శ్రీనివాస్, సతీష్, విజయ్, లింగయ్య, సైదులు, సత్యం, ఎల్లమ్మ, వీరసా్వమి, జాను, ఎల్లమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి వినతి అందజేసిన డైరెక్టర్లు

*మర్రిగూడ, జూలై 16 ప్రభాతవార్త*

మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్‌పై మెజార్టీ డైరెక్టర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌ను తొలగించేందుకు గాను అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించాలని కోరుతూ ఏడుగురు సంఘ డైరెక్టర్లు డీసీవో రాజేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మర్రిగూడ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలులో రూ. 45 లక్షల అవినీతి చోటుచేసుకుందని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. అవినీతిపై నిగ్గు తేల్చాలని రైతులు గత వారం రోజులుగా నిరహార దీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు ప్రాధమిక విచారణ చేసిన అధికారులు ఇంచార్జి సాయికుమార్‌ను సస్పెండ్ చేస్తూ చైర్మన్, సీఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. డీసీవో ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి విచారణ చేసి 45 మంది రైతుల వద్ద నుండి వాంగ్మూలం సేకరించారు. సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై చైర్మన్ పట్టించుకోవడం లేదని



మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టి ఆయనను తొలగించాలని డీసీవోకు సభ్యులు సంతకాలతో కూడిన లెటర్‌ను అందజేశారు. సొసైటీలో మొత్తం 12 మంది డైరెక్టర్లు ఉన్నారు. చైర్మన్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వారిలో మల్గిరెడ్డి అనంతరెడ్డి, బాయికాడి ఏడుకొండలు, మహేశ్వరం మారెమ్మ, పగుడాల లింగయ్య, మామిడి యాదయ్య, చామకూర తేజశ్రీ, ఉప్పునూతల మల్లయ్యలు ఉన్నారు.




# కుమ్మర సంఘం అధ్వర్యంలో యాదగిరికి ఘన సన్మానం

*మిర్యాలగూడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన డైరెక్టర్‌గా ఎన్నికైన సలికంటి యాదగిరిని కుమ్మర సంఘం అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు నిమ్మనగోటి కృష్ణయ్య, కోశాధికారి చిట్టిమల్ల దశరథ, ఎలిజాల వెంకన్న, మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి అధ్యక్షులు మల్లికంటి సైదయ్య, నీలకంఠం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డిలో ప్రధమ స్ధానం సాధించిన పెన్‌పహాడ్

*పెన్‌పహాడ్, జూలై 16 ప్రభాతవార్త*



నియోజకవర్గ స్థాయిలో ఆదివారం నిర్వహించిన జీజేఆర్ కప్ కబడ్డి క్రీడల్లో పెన్‌పహాడ్ మండలానికి చెందిన క్రీడాకారులు పురుషుల విభాగం పోటీల్లో ప్రధమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అనాజిపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్లకు ఘనంగా సన్మానం

**ఆలేరు, జూలై 16, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో ఇటీవల ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు కుండే సంపత్, పత్తి వెంకటేష్‌కు ఆలేరు కురుమ సంఘం ఆధ్వర్యంలో, పట్టణ అద్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్ అధ్యక్షతన ఆదివారం రోజున స్థానిక బీరప్ప ఆలయం వద్ద శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలో అధిక ఇస్తున్నారని ఆలేరు నియోజకవర్గ కేంద్రం నుండి కురుమ సామాజిక వర్గానికి 5 డైరెక్టర్లు ఇవ్వడం సంతోషం వ్యక్తం చేశారు. కురుమల ఐక్యత ఉండి రాజకీయాల్లో ఉన్నత పదవులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా గొర్ల పెంపకం దారుల డైరెక్టర్ జల్లి నరసింహులు, కురుమ సంఘం మాజీ అద్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, మండల అద్యక్షులు జూకంటి ఉప్పలయ్య, కురుమ సంఘం నాయకులు చిమ్మి అబ్బసాయిలు, ఎగ్గిడి శ్రీను, బండ శ్రీను, చిమ్మి శివమల్లు, నంద ఐలయ్య, చిన్నం యాదగిరి, కంతుల మల్లేష్, గంగేష్, బాస్కర్, శ్రీశైలం, వెంకటేష్,



శేఖర్‌యాదవ్, రాజశేఖర్, మహేష్, రాంమూర్తి, శంకర్, బాల్దే హరి, బంద్రు బీరుమల్లు, బంద్రు బీరప్ప, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం: చైర్మన్

**ఆలేరు, జూలై 16, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం రోజున స్థానిక పట్టణ కేంద్రంలో ఆలేరు వివేకానంద స్తూపం నుండి మంతపురి రోడ్డు వరకు 66 లక్షల ఆర్ అండ్ బి నిదులతో బోటు రోడ్డు ప్రారంబ పనులు పరిశీలన చేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాయంలో ఆలేరు నియోజకవర్గం ఎంతో అబివృద్ధి చెందిందని కొనియాడారు. ఇటీవల బీజేపీ జిల్లా అద్యక్షులు శ్యాంసుందర్ చేసిన వ్యాఖ్యలను చిన్న కందుకూరు నుండి మర్రిగూడ వరకు బీటీ రోడ్డు గురించి మాట్లాడడం సిగ్గుచేటు అని ప్రైవేట్ వెంచర్లకు కొమ్ముకాస్తున్నారని వాపోయారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టం కడతారని, ఎమ్మెల్యే సునీత మహేందర్‌రెడ్డి, హ్యాట్రిక్ ఖాయమని



దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అద్యక్షులు మొరిగాడి వెంకటేస్, కౌన్సిలర్ బేతి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# శాకజిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఎన్నిక

**గుర్రంపోడ్, జులై 16, ప్రభాతవార్త:**

గుర్రంపోడ్ మండలం శాకజిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి ఎన్నిక నిర్వహించడం జరిగింది. గ్రామ కమిటి అధ్యక్షులు గంగాలి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు అందుగుల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి అందుగుల కొండలు, సహాయ కార్యదర్శి అందుగుల అనిల్, కోశాధికారి అందుగుల రమేష్, కమిటి సభ్యులు ముక్కమాల వెంకటయ్య, నర్రావుల వెంకటయ్య, అందుగుల రాములు, ముక్కామల పెద్దమల్లయ్య, ముక్కామల యాదగిరి, బూత్ కమిటి అధ్యక్షులుగా ముక్కమల్ల సైదులు, అందుగుల హరికృష్ణ, రైతు సంఘం అధ్యక్షులుగా అమరావది అంజయ్య, సోషల్ మీడియా అధ్యక్షులుగా శిరవోని కొండల్, గ్రామ యువజన కమిటి అధ్యక్షులుగా మక్కమల్ల సైదులు, ఉపాధ్యక్షులు పేర్ల నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాలి సైదులు, సహాయ కార్యదర్శి బండి నాగరాజు, కోశాధికారి గంగాలి ఆంజనేయులు, కమిటి సభ్యులు ముక్కమల సైదులు, గంగాలి శివ, అమరావది సైదులు, అమరవాది యాదయ్య, బండి బుచ్చయ్యని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అమరావది జ్యోతి, ఉపాధ్యక్షురాలుగా నల్లిమిల్లి యాదమ్మ, ప్రధాన కార్యదర్శిగా అందుకుల కళ్యాణి, సహాయ కార్యదర్శి పాల్వాయి యాదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిసి సెల్ అధ్యక్షులుగా ముక్కమల బుచ్చయ్య, ఉపాధ్యక్షులుగా గంగాలి మల్లేష్, ప్రధాన కార్యదర్శి మద్ది, సహాయ కార్యదర్శి పోలగోని ఉపేందర్, కోశాధికారి బోడ యాదయ్య, కమిటి సభ్యులు ముక్కామల వెంకటయ్య, గంగాలి సత్తయ్య, ముక్కామల



చిన్నఎల్లయ్య, ముక్కమల్ల సైదులు, ఎస్సి సెల్ అధ్యక్షులుగా అందుగుల రవి, ఉపాధ్యక్షులు అందుగుల నాగయ్య, ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనయ్య, సహాయ కార్యదర్శి బూష్పాక వెంకటయ్య, బంధువులు నవీన్, అందుగుల రామస్వామి, ఆకముత్యాలు అందుగుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాఈర్ట జిల్లా ప్రధాన కార్యదర్శి జూనుతుల, ఎంపిటిసి కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, గుర్రంపోడ్ మండల పార్టీ అధ్యక్షులు తగుళ్ళ సర్వయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, కాల్వపల్లి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఎల్లమనుగూడెం సర్పంచ్ వెంకటయ్య, ఎస్సీ సెల్ అద్యక్షులు మేడి వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కమతం జగదీశ్వర్ రెడ్డి, పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**సూర్యాపేట కల్చరల్, జూలై 16 ప్రభాతవార్త**

మహిళలు స్వశక్తితో రాణించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి, వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ దగ్గర లయన్స్ క్లబ్ స్ఫూర్తి సూర్యాపేట, కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్‌ల ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన శిక్షణా కేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితం కాకుండా రాజకీయ, సేవా రంగంలో ప్రస్తుతం భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. ఉపాధి కల్పన కొరకే ఈ శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళా సాధికారత ఉండాలనే సంకల్పంతోనే ఈ



కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి రీజనల్ చైర్మన్ గండూరి కృపాకర్, జోన్ చైర్మన్ ఆదుర్తి రమేష్ చంద్ర, వెన్న కవిత, విజయలక్ష్మి, ఇరిగి కోటేశ్వరి, దూలం నగేష్, వెంకటలక్ష్మి, విజయ, పద్మ, అందాలు, నామ వేణు, కల్యాణ్, కుక్కడపు భిక్షం, సాలయ్య, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# కొలనుపాకలో పోలిమేర మైసమ్మ పండుగ

**ఆలేరు, జూలై 16, ప్రభాతవార్త:**



ఆలేరు మండలం కొలనుపాక లైట్ మోటారు వెహికల్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పొలిమేర మైసమ్మ పండుగ జరిగింది. ఉదయాన్నే అమ్మవారి ఆలయం వద్ద పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వాహన పూజలు చేశారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు మామిడాల శంకర్, బండ వీరు, ఆరె పాండు, నీల మునిరాజ్, కూర సంపత్, కోలా క్రాంతి, బైరీ శ్రీదర్, కోకల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన దైద రవీందర్

**చిట్యాల, జూలై 16 ప్రభాతవార్త**



సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత 11 రోజులుగా చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సంఘీభావం తెలిపారు. ఆదివారం సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ సిబ్బందికి వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కార్యదరు శ్లుగా నియమించాలని కోరుతూ జూలై 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సమ్మె శిబిరం వద్ద కాంగ్రెస్ పార్టీ తరపున సంఘీభావం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, పాల శివ, జంపాల వెంకన్న, బొడ శ్రీను, జిట్ట స్వామి, వనిపాకల మాజీ సర్పంచ్‌లు ఏళ్ల వెంకటరెడ్డి, కట్టంగూరు మల్లేష్, జలపాల నరేష్‌తో పాటు గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్య మృతికి జితేందర్‌రెడ్డి నివాళి

**చిట్యాల రూరల్, జూలై 16 ప్రభాతవార్త**

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఉయ్యాల యాదయ్య(52) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి ఆదివారం ఆ గ్రామంలోని యాదయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. అనంతరం రూ. 10 వేలు నగదు భాదిత కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, నాయకులు గుత్తా భరత్‌రెడ్డి, ఉయ్యాల లింగయ్య, శంకరయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

## -బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మర్రి అనిల్‌కుమార్

మోత్కూరు ప్రభాతవార్త:

రేవంత్‌రెడ్డి మతిభ్రమించినట్లుగా మాట్లాడుతూ పిచ్చాసుపత్రి నుండి పారిపోయినవాడిగా ప్రవర్తిస్తున్నాడని, ముఖ్యమంత్రిపైన, మంత్రులపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ నోటికి వచ్చినట్టుగా మాట్లాడితే సహించేది లేదని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరి అనిల్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ప్రజల కోసం పనిచేస్తున్న అని చెప్పుకున్న నువ్వు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఉన్నావ్, తెలంగాణ ఉద్యమంలో నీ పాత్ర ఏంటి, ఆంధ్ర బాబు చంద్రబాబు తొత్తుగా ఉన్నావ్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నావ్, ప్రజల కోసం ఎప్పుడు కూడా పోరాడలేదు, అంతేకాకుండా తెలంగాణ రైతులకు మూడు గంటల కరెంటు, ఎనిమిది గంటల కరెంట్ సరిపోతుందని మాట్లాడిన నీవు, ఇప్పుడు రైతులు వ్యతిరేకమయ్యేసరికి మళ్ళీ 24 గంటలు అని చెప్పేసి మాట్లాడుతున్నావ్, అవే మాటలను మంత్రులు చెబుతున్న సందర్భంలో నోటికి వచ్చినట్టుగా



మాట్లాడుతున్నటువంటి నీవు ప్రజల మధ్యలో తిరగడానికి అనార్హుడివి. నువ్వు ఎర్రగడ్డలో ఉంటే చాలా మంచిది. లేకపోతే ఇట్టనే మాట్లాడుకుంటా తిరుగుతే తెలంగాణ ప్రజలు, తెలంగాణ రైతాంగం తరిమి తరిమి కొడతది బిడ్డ తస్మాత్ జాగ్రత్త, సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరి అనిల్‌కుమార్. ఈ కార్యక్రమంలో రెండో వార్డ్ అధ్యక్షుడు బోడ శీను, కూచంపల్లి నరసయ్య, మండల సోమయ్య, చోలెట్టి నరేష్, మన్నె రాజు, గోరంట్ల సాయిచంద్, గుంటి మచ్చగిరి పాల్గొన్నారు.

# పురపాలకానికి గ్రామపంచాయతీ స్థలం కేటాయించడం తగదు

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

పురపాలక అవసరాల కోసం మండల పరిధిలోని జలాల పూర్ గ్రామపంచాయతీ భూమిని స్వాధీనం చేసుకోవడం తగదని గ్రామసర్పంచ్ పర్న రజిత మల్లారెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి జలాలపుర్ గ్రామంలో ఆదివారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామంలోని సర్వే నెంబర్ 80లో గల భూమిని గ్రామ రైతుల ఎన్నో ఏళ్లుగా కబ్జాలో ఉండి సేద్యం చేసుకుంటూ ఉన్నారని ఆమె తెలిపారు. అలాంటి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దనే ఉదేద్యంతోనే గ్రామంలోని వెంచర్లలో ఉన్న పది శాతం భూమిని గ్రామ అవసరాల కోసం వాడుకుంటున్నామని, అందులో కస్తూరిబా పాఠశాల, రైతు వేదికలను నిర్మాణం చేసి వినియోగించామని ఆమె తెలిపారు. పురపాలక అవసరాల కోసం జలాల్పురం గ్రామ పరిధిలో ఉన్న 80 నెంబర్ సర్వేలో ఉన్న భూమిని పురపాలక అవసరాల కోసం వినియోగించుకుంటామని, కేటాయిస్తామని అనడం సబబు కాదని ఆమె తెలిపారు. పురపాలకంలో ఎన్నో వెంచర్లు



రూపొందిన అందులోని 10 శాతం భూమి ఆక్రమణ గురవుతన్న పట్టించుకోకుండా గ్రామపంచాయతీ పరిధిలో భూమిపై ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామనడం సరికాదని ఆమె తెలిపారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని, లేనిపక్షంలో గ్రామరైతులు, ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బైరుబాలరాజు, కొయ్యడ శీను, గుండ్ల భాస్కర్, పాలకురల్ల కుమార్, భరత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా: బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం ప్రభాతవార్త:

దగాపడ్డ కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, అలాగే నాయకుడిగా కాదు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఫకీర్ గూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఉపసర్పంచ్ బొబ్బల అంజిరెడ్డి, వార్డు సభ్యులు పల్లపు సుజాత దేవేందర్, జోగు లక్ష్మీ హరినాథ్, శివరాత్రి లక్ష్మమ్మ మల్లయ్య, పైళ్ల గోపాల్‌రెడ్డి, బిఎస్ఆర్ యువసేన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి ప్రజలు చేరుతున్నారన్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి మార్పు మొదలైందన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిర్లక్ష్యానికి నిదర్శనమే బొమ్మలరామారం మండలంలోని రోడ్లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రైతులకు ఉచిత కరెంటు, పెన్షన్ల పథకం, రైతు రుణమాఫీ వంటి పథకాలు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన



హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పేద ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పైపై మెరుగులు చూపించి మేమే అభివృద్ధి చేశామనడం బిఆర్ఎస్ పార్టీకి సిగ్గుచేటు అన్నారు. రైతు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పి బ్యాంకర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, నాయకులు జంగారెడ్డి, బండ వెంకటేశం, మేడబోయిన మల్లేశం, జగ్గర్ల వెంకటేష్, తాల్ల మహేష్, బొబ్బల నర్సిరెడ్డి, జగ్గర్ల మునిందర్, కొలిపాక మురళి, పల్లపు రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల్,రూరల్ బిజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం

మోత్కూరు, ప్రభాతవార్త :

రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్కరి కృషి చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. మోత్కూరు మండలం అనాజిపురం క్రాస్ రోడ్డు వద్ద బిజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తుంగతుర్తి నియోజకవర్గంలో టీఆర్ఎస్ అధికార పార్టీ నాయకుల అరాచకాలు పెరుగుతున్నాయని, అభివృద్ధి కుంటుపడుతున్నదని, సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కాపా రవికుమార్, కూరెళ్ళ వెంకటేశ్వర్లు, మల్లెపాక సాయిబాబా, వేల్పుల బంగారుస్వామి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సందీప్ గుంటి సంతీష్‌కుమార్, ఊదే



మధుసూదన్, రాముయాదవ్, మహేష్, నోములువెంకన్న, సైదులు, జింకల మల్లయ్య, వెంకన్న, బాలనర్సయ్య, మరాటి అంజయ్య, సురేష్, దీన్‌దయాల్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# సహకార కేంద్రాల్లో జన ఔషధ కేంద్రాల ఏర్పాటు హర్షణీయం

మోత్కూరు, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం సహకరా సంఘాలలో జన ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేయడం హర్షనీయమని మోత్కూరు వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. ఆదివారం మోత్కూరులో పత్రిక ప్రకటనను విడుదల చేస్తూ .. భారతేదశంలో నూటికి ఎనభ్బై శాతం ప్రజలు అనారోగ్యానికి గురై ఔషధాల కోసం అధిక మొత్తంలో ఖర్చుపెట్టి నష్టపోతున్నారని తెలిపారు. వారి కోసం కేంద్ర ప్రభుత్వం చౌకగా దొరికే జనరిక్ ఔషధాలు ప్రజలకు అందుబాటులో ఉండడానికి సహకార సంఘాల్లో ఉంచడానికి నిర్ణయించడం చాలా శుభపరిణామం అని తెలిపారు. జనరిక్ మందులు బయట మార్కెట్ కంటే 80 శాతం తక్కువ రేటుకు నాణ్యమైన మందులు బీ.పీ, షుగర్ వాటితో పాటు అన్ని రకాల జబ్బులకు జనరిక్ ఔషధాలు దొరుకుతాయని అన్నారు. ఇలాంటి జన ఔషధీ కేంద్రాలు దేశమంతటా విస్తరించాలని, ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. నిరుద్యోగులైన యువకులకు ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా సమన్వయంతో పనిచేద్దాం

భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లిలోని మున్సిపల్ పరిధిలో పదవ 11వ, 12వ మున్సిపల్ పరిధి కాంగ్రెస్ పార్టీ వార్డు సమావేశాలు కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో కుంభ అనిల్‌కుమార్ రెడ్డి గెలుపు కొరు ప్రయత్నం చేయాల్సిందిగా కాంగ్రెస్ శ్రేణులకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలని క్లుప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వివరించారు. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అందరూ పని చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. భూదాన్ పోచంపల్లి విషయానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిందని, ఈ బీఆర్ఎస్ పార్టీ కేవలం రోడ్డు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని, ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకుపోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప తెలంగాణ ప్రజలకు పూర్తి న్యాయం జరగదని, అందుకు ప్రతి ఒక్కరు కంకణం బద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షుడు మరి నర్సింహారెడ్డి, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ గునిగంటి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు భోగభానుమతి, విష్ణు, మోట రజిత, రాజు, మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ, కడివేరు వెంకటేశం, వేముల పాండు, సూరపెల్లి రాము, గునిగంటి వెంకటేశం, చేరాల సుధీర్, బిజీలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మారమ్మ తల్లిని దర్శించుకున్న పైళ్ల శేఖర్‌రేఎడ్డి

భువనగిరి ప్రభాతవార్త:

అనంతారం గ్రామంలో మరమ్మతల్లి బోనాల పండుగ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మారమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చిందం మల్లి కార్జున్, ఎంపీటీసీ సామల వెంకటేష్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మార్కెట్ కమిటీ



చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, ర్యాకెళ్ళ శ్రీనివాస్, సందెల సుధాకర్, హరిబాబు, సోమయ్య, బొట్టు మల్లేశం, చిందం హరిబాబు, కళ్లెం సుజాత, పోల ప్రవీణ్, పల్లిపాటి రవికుమార్, సామల చందు, కట్కూరి వేణు, మచ్చ కృష్ణ, పాల్లేపాటి రాంరెడ్డి, మధిర వినోద్, గుమ్ముల మధు, గుమ్ములా ప్రవీణ్, వినయ్ తదితర గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల పాఠశాలకు ఇన్వర్టర్ వితరణ

*నేరేడుచర్లరూరల్ జూలై 16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 1993-94 సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి పాఠశాలకు రూ.20వేల విలువ గల ఇన్వర్టర్ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న కంప్యూటర్, ప్రింటర్ తదితర పరికరాలను మెరుగ్గా ఉపయోగించుకునేందుకు పూర్వ విద్యార్థులుఇన్వర్టర్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు మిడతపల్లి శ్రీనివాస్, నాగిరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, సట్ట లింగయ్య, వెంకటరమణ, విజయలక్ష్మి, అనిత, సరిత, నవ్య, గాయత్రి,



లక్ష్మీనర్సమ్మ, నాగమణి, అమరవాణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ

*నేరేడుచర్లటౌన్ జూలై 16 ప్రభాతవార్త*

నేరేడుచర్ల శాఖ గ్రంధాలయానికి హుజూర్నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రూ.30లక్షలు మంజూరు చేయించినందున త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు గ్రంధాలయ అభివృద్ధి కమిటి చెర్మన్ గుర్రం మార్కండేయ అన్నారు. ఆయన అదివారం స్థానిక శాఖా గ్రంధాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రంధాలయానికి సుమారు రూ.1 లక్ష సొంత నిధులతో రంగులు వేయించినట్లు, కుర్చీలు మరమ్మతులు చేయించినట్లు, ఆ వరణను మట్టి పోసి చదును చేయించినట్లు పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు, రైతు దినోత్సవ కార్యక్రమాలు, గ్రంధాలయ వారోత్సవాలు సొంత నిధులతో నిర్వహించినట్లు, పోటీ పరీక్షల పుస్తకాలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి అ ందుబాటులో ఉంచినట్లు, పాఠకుల కోసం విద్యుత్ మరమ్మతులు చేయించి ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం కల్పించా లని పేర్కొన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అపరిశుభ్రంగా ఉన్న విషయాన్ని గ్రంధాలయ ఇంచార్జ్ లై బ్రేరియ న్ లలితాదేవిపై ఉన్నతాధికారుల దృష్టికి



తీసుకువెళతామన్నారు. ఈ సమావేశంలో గ్రంధాలయ కమిటి ఉపాధ్య క్షులు నాగండ్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొణతం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి నక్క గిరిబాబు, కార్యవర్గ స భ్యులు షేక్ బసీ, పిల్లలమర్రి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శానంపూడి సమక్షంలో బిఆర్ఎస్లో చేరిన 100 కుటుంబాలు

*మేళ్ళచెరువు జూలై 16 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం హుజూర్నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు బిఆర్ఎస్లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ ప్రతినిత్యం గ్రామీణ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అందరికీ సహాయ సహకారాలు అందించేందుకు, గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాననిఅన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు. జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, సాతులూరి సురేష్చౌదరి, ముడెం రామలింగారెడ్డి,



వర్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, బచ్చు శ్రీనివాసరెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# పుర వీధులలో భిక్షాటన చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది

*మేళ్ళచెరువు జూలై 16 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం మండలస్థాయి గ్రామపంచాయితీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు 11వ రోజు నిరవధిక సమ్మె, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. తమ న్యాయమైన కోర్కెలపట్ల రాష్ట్ర ముఖ్యమం త్రి కెసిఆర్ నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న అన్ని గ్రామాల గ్రామపంచాయితీల సిబ్బంది పుర వీధులలో భిక్షాటన కా ర్యక్రమాన్ని, వివిధ రకాల నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. అన్ని గ్రామాల సిబ్బందికి మామిడి సరస్వతి, ముడెం వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి భోజనం ఏర్పాటు చేశారు. ఈ నిరసన కార్యక్రమాలలో సంఘ అధ్యక్షుడు అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జున్రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం,చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, కేతవరపు



సైదులు, చలమంచి వెంకటేశ్వర్లు, భూక్య సైదా, నాగిరెడ్డి, మోషయ్య, కాశయ్య, వీరయ్య, భూలక్ష్మి, మరియమ్మ, వనిత, రాణి, జ్యోతితోపాటు అన్ని గ్రామాలకు చెందిన గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్మకాస్తున్న డిఈఓ

*తిరుమలగిరి 16 ప్రభాతవార్త*

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలని కలెక్టర్కు ఫిర్యాదు చేసి ఆరు రోజులు గడుస్తున్న పాఠశాలలు సీజ్ చేయని డిఈఓ, ఏడిలను సస్పెండ్ చేయాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశించిన శ్రీచైతన్య పాఠశాలపై డిఈఓ, ఏడిలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కార్పోరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలకు డిఈఓ కొమ్ము కాస్తున్నారని ఆయా విద్యా సంస్థల్లో జరుగుతున్న అక్రమాలను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వెలుగులోకి తీసుకవచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని పాఠశాలల్లోనే షూ, బెల్టు, పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడి చేస్తున్నారని అన్నారు. అర్హత లేని ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ లోపం వల్ల ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల దందా నడుస్తుందన్నారు. ఈ సమావేశంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్, నసీరుద్దీన్, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి జగదీష్రెడ్డిని కలిసిన జిల్లా మత్స్యసంఘం చీఫ్ ప్రమోటర్

*నేరేడుచర్లటౌన్ జూలై 16 ప్రభాతవార్త*



జిల్లా మత్స్యసహకార సంఘం ఛీఫ్ ప్రమోటర్గా ఎన్నికైన తేరబోయిన వీరయ్య రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందేలా చర్యలు తీసుకోవాలని, మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరిస్తుందని మంత్రి పేర్కొనట్లు తెలిపారు.

# క్వింటా బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

*తుంగతుర్తి 16 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తహరా బేగం కుటుంబానికి మసీద్ ఇనూర్ యూత్ కమిటీ సభ్యులు అండగా నిలబడి ఒక క్వింటా బియ్యం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ మేరకు ఆదివారం దశదిన కార్యక్రమానికి హాజరై బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ బాబా ఫజులోద్దీన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు నజీర్, అబ్దుల్, యూసుఫ్, ఆశిక్ ఇలాహి తదితరులు పాల్గొన్నారు.

# చందుపట్లలో పుట్ట సత్తయ్య అంత్యక్రియలు

*నకిరేకల్, జూలై 16 ప్రభాతవార్త :*

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, సిపిఎం మండల కమిటి సభ్యుడు పుట్ట సత్తయ్య అంతిమయాత్రను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నకిరేకల్లోని సిపిఎం పార్టీ నుండి ప్రారంభమైన అంతిమయాత్ర చందుపట్ల గ్రామం వరకు జరిగింది. అనంతరం చందుపట్లలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాళ ప్రమీళ, తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, రాచకొండ వెంకట్గౌడ్, కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు,మర్రి వెంకటయ్య, కొప్పుల అంజయ్య, పుట్ట ముత్తిరాములు, బొడ్డుపల్లి లక్ష్మనర్సయ్య, లుర్దు మారయ్య, చెనగోని నాగమణి, ఏర్పుల తాజేశ్వర్, వంటెపాక కృష్ణ, మర్రి బక్కయ్య, జిల్లా ఉపేందర్, షాబాదు బిక్షంరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలభివృద్ధి

## ఆదర్శ గ్రామంగా తుమ్మలపల్లి
## పలు అవార్డులు అందుకున్న సర్పంచ్





మోతె, జూలై 16 ప్రభాతవార్త

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు... పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అదే కోవకు చెందిన గ్రామంగా మండలంలోని తుమ్మలపల్లి పేరొ ందింది. గ్రామ సర్పంచ్ దాన్ని నిజం చేసి చూపిస్తున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి గ్రామంపై మమకారంతో సేవ చేసి ప్రజల్లో జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి పనులు చేయాలన్నదే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతునా న్రరు. మొక్కవోని దీక్షతో మౌళిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ప్రజల్లో గుర్తుండాలంటే గ్రామంలో మనం చేసిన పనులు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుందని, ఆ సూత్రాన్నే సదా పాటిస్తున్నాడు. సూర్యాపేట జిల్లా మోతె మండలం తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రమేష్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పలు గ్రామాల సర్పంచ్‌లకు ఆదర్శంగా నిలిచింది. గ్రామంలో హరితహారం మొదలు సీసీ రోడ్లు, వీధి వీధిన వీధిలైట్లు, చెత్త సేకరణ తదితర అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన ఏర్పర్చుకుని ఏ సమయంలో ఏది చేస్తే బాగుంటుందని ముందుగానే ప్రణాళికలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో పచ్చదనం పెరిగి ఆహ్లాదాన్ని పెంచుతుంది. ఇవన్నీ నేను చేసిన పనులు కాదని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలే నాలో చైతన్యాన్ని కలిగించిందని, ఆ చైతన్యమే అభివృద్ధిపై దృష్టిసారించేలా చేసిందని చెబుతున్నారు.

### గ్రామంలో అభివృద్ధిలా...

పాఠశాల ప్రహరీ గోడ, వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు ప్రత్యేకంగా స్తంభాలపై, మూడవ కరెంట్ లైన్, ఏడు టైమర్ సిస్టమ్ ్స, రెండు కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, ఇంటింటికి నీరు వచ్చేలా నల్లాల ఫిట్టింగ్‌లు, చెత్త సేకరణపై ప్రత్యేకంగా శ్రద్ధ కనబరుస్తూ వెంటనే డంపింగ్ యార్డుకు తరలిస్తూ గ్రామాన్ని పారిశుద్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు.

### పొందిన అవార్డులు....

మొదటి విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 30 రోజుల ప్రణాళికలో గ్రామంలోని కంపచెట్లు, రోడ్డుకిరువైపులా మట్టి పోయించడం, గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న 15 కుంటల భూమిని ఆట స్థలంగా మార్చి తదితర కార్యక్రమాలు చేపట్టడంతో 2020 జనవరిలో పల్లె ప్రగతి కార్యక్రమం విజయవంతం చేయడంతో ప్రశంసా పత్రం అప్పటికే అమోయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. 2021లో హరితహారం కార్యక్రమం విజయవంతం కావడంతో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా నేషనల్ అవార్డుల్లో భాగంగా మండల స్థాయిలో పచ్చదనం పరిశుభ్రత విభాగంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నేషనల్ పంచాయితీరాజ్ అవార్డుల్లో భాగంగా నల్లగొండ జిల్లా స్థాయి అవార్డును మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు మెమెంటో అందుకున్నారు.

### గ్రామ ప్రజల మన్ననలు....

గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మండల, జిల్లా స్థాయిలో పేరు తీసుకొస్తూ అభివృద్ధి ఇది అని చూపిస్తున్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున ్న సర్పంచ్‌ను వారు అభినందించి ప్రోత్సహిస్తున్నారు. గ్రామాభివృద్ధిలో పాలు పంచుకుంటూ గ్రామాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ పేర్కొంటుండడంతో ప్రజలు ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

### అవకాశం ఇచ్చారు... అది నా భాద్యత: సర్పంచ్ వాసంశెట్టి రమేష్

నాకు గ్రామ ప్రజలు అవకాశం ఇచ్చారు. సర్పంచ్‌గా ఎన్నుకున్న వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నదే నా కోరిక. గ్రామ ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములవుతూ సహకరిస్తున్నారు. ప్రజల భాగస్వామ్యం లేనిది అభివృద్ధి జరగదు. వారి సహకారంతోనే గ్రామాన్ని పచ్చని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నా. ఈ అవకాశం ఇచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటటా. నేను పేరు కోసం చేయడం లేదు. సొంతూరు కన్న తల్లితో సమానమంటారు. అందుకే గ్రామాన్ని అభివృద్ధి చేసి కన్న తల్లి రుణం తీర్చుకుంటునా న్నను.




## చిన్న వయసులోనే మరణించడం బాధాకరం

నల్లగొండటౌన్ జూలై 16 ప్రభాతవార్త



గుండెపోటుతో మరణించిన పానగల్ చాయా సోమేశ్వరాలయం ధర్మకర్త మాల శివప్రసాద్ భౌతిక దేహాన్ని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదివారం సంద ర్శించి నివాళులర్పించారు. చిన్నవ యసులోనే శివైక్యం చెదటం తమనకు దిగ్రాంతికి గురి చేసిందన్నారు. కుటు ంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యంతో ఉండాలని, తమప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార ్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమను ్య శ్రీనివాస్, కౌన్సిలర్ పున్న గణేష్, నందినేని జనార ్ధన్‌రావు, రావుల శ్రీనివాసరెడ్డి, శ్యాంసుందర్, రమేష్, లక్ష్మయ్య తదితరులు ఎమ్మెల్యే వెంటఉన్నారు.

## విద్యాభివృద్ధితోనే అభివృద్ధి సాధ్యం

నల్లగొండటౌన్ జూలై 16 ప్రభాతవార్త



విద్యాభివృద్ధితోనే అభివృద్ధి సాధ ్యమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈనెల 30న తలపెట్టిన విద్యా మహోత్సవం 2023 గోడపత్రికను ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర ్పడిన నాటి నుండి ప్రభుత్వం విద్య, వైద్యరంగాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ప్రభుత ్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉన్నత గ్రేడ్ సాధించి పాఠశాలలో ప్రధములుగా నిలిచిన విదా ్యర్థులకు ప్రతిభా పురస్కారంతో సన్మాన కార్య క్రమం చేపడుతున్నామని తెలిపారు. గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫామిలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విదా ్య మహోత్సవం నిర్వహణలో గాంధీ సంస్థలను భాగస్వాములను చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ నియోజకవర ్గంలోని 95 ప్రభుత్వ, ప్రైవేట్ ఉన న్తపాఠశాలల్లో విశిష్టగ్రేడ్ సాధించిన 172 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారం, 95మంది ప్రధానోపాధ్యాయులకు ఆత్మీయ పురస్కారం, అంతేగాకుండా నీట్, జెఈఈ ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల ్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సుంకరి భిక్షంగౌడ్, జాన్‌రెడ్డి, శంకరయ్యగౌడ్, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, రావుల శ్రీనివాస్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, బొమ్మపాల గిరిబాబు, ముక్కామల నర్సింహ, ఎం.నాగమణి, అజీజ్, జ్యోతి, వెంకటరెడ్డి, దాసరి వెంకన్న, అంజయ్య, అరుణ, చ ంద్రశేఖర్, సైదులు, రాధిక, లింగారెడ్డి, రవిచందర్‌రెడ్డి, అశోక్

# బిఆర్ఎస్‌లో చేరిన మైనార్టీ నాయకులు

నల్లగొండటౌన్ జూలై 16 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని విటి కాలనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో 22వ వార్డు నుండి మహ్మద్ నూర్ నాయకత్వంలో నాగుల్‌షరీఫ్, అసీఫ్‌బాయ్ ఆధ్వర్యంలో 100 మందికిపైగా వివిధ పార్టీలకు చెందిన మైనార్టీ నాయకులు, యువకులు బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో అన్ని మతాల వారికి, అన్నివర్గాల వారికి అభివృద్ధిలో, సంక్షేమంలో సమన్యాయం జరుగుతుందనా న్రరు. ముఖ్యంగా నల్లగొండకు గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు దత్తత తీసుకొని నల్లగొండ నలువైపులా నుండి అభివృద్ధి చేస్తూ సుందర పట్టణంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజలు తమ సహకారాన్ని అందించి రాజకీయ చైతనా ్యన్ని మరోసారి చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. నాగుల్ షరీఫ్ మాట్లాడుతూ తాము స్వర్ణకార వృత్తి చేస్తున్నామని, తమను ఇంతవరకు ఎవరు గుర్తించలేదని అన్నారు. మా



సమస్యలు కెసిఆర్ నాయకత్వంలో మాత్రమే సాధించుకోగలమని నమ్మకంతో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి పట్ల పూర్తి విశ్వాసంతో పార్టీలో చేరుతున్నామని పార్టీ విజయం కోసం శాయశక్తులాకృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెగట్టె మల్లికార్జున్‌రెడ్డి, సీనియర్ నాయకులు జమాల్ ఖాద్రి, బకరం వెంకన ్న, నాయకులు మహ్మద్ శంషుద్దీన్, సోహెల్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పెరల్ పాఠశాలలో ఘనంగా బోనాల సంబరాలు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 16 ప్రభాతవార్త

పట్టణంలోని పెరల్ ఇనిఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాశ్, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ బోనాలపండుగల విశిష్ట తను తెలియజేశారు. విద్యార్థులు చిన్ననాటి నుండి మన సాంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకోవాలన్నారు. అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ నృత్య కార ్య క్రమాలను ప్రదర్శించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విదా ్యర్థులు పాల్గొన్నారు.



# నారోజు శాలువాచారి మృతితో తిరుగండ్లపల్లిలో విషాదఛాయలు

మర్రిగూడ, జూలై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తిరుగండ్లపల్లి గ్రామానికి నారోజు శాలువాచారి(39) శనివారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడు గ్రామ మాజీ సర్పంచ్ నారోజు కృష్ణమా చారి సోదరుడు. శాలువాచారి మృతి పట్ల గ్రామస్తులు కంటతడి పెట్టారు. శాలువాచారి మృతి పట్ల పలు పార్టీల నాయకులు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను ఈ సంద ర్భంగా పలువురు స్మరించుకున్నారు. మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి చల్లమల కృష్ణారెడ్డి రూ. 50 వేలు, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూ. 10 వేలు, మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు రూ. 5 వేలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్లెం జైపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కొల్కులపల్లి శంకర్ తదితరులు నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన మర్రిగూడ - మాల్ రహదారి పనులు

మర్రిగూడ, జూలై 16 ప్రభాతవార్త



మర్రిగూడ - మాల్ రహదారి బిటి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గత మూడు సంవత్సరాలకు పైగా కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు కాకపోవడంతో ఆగిపోయిన పనులు మూడు రోజులుగా ప్రారంభమయ్యాయి. 1.4 కిలోమీటర్ల దూరం బిటి రోడ్డును రూ. 1.40 కోటతో ఆర్‌అండ్‌బి నిధులతో సదరు బిటి రోడ్డును ప్రారంభించారు. ఏది ఏమైనా ధర్నాలు, రాస్తారోకోలు, ప్రయాణీకుల ఆందోళనతో ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులు ప్రారంభించారు. గతంలో ఈ రోడ్డుపై సుమారు 5-6 మృతి చెందగా సుమారు 100 మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణంతో ప్రయాణీకులు, వాహనదారుల ఇక్కట్లు తీరాయి. బిటి రోడ్డు పనుల ప్రారంభం పట్ల ఆయా మండలాలల పరిధిలోని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హత్యయత్నానికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

నాగారం 16 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కన్నెబోయిన వెంకటభిక్షంపై హత్యయత్నానికి పాల్పడిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జూన్ 21, 2023న నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నె బోయిన వెంకటభిక్షంపై ఏనుగుల గోవర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, వరప్రసాద్, ఉపేందర్, రాజు, ఎల్లయ్యలు హత్యయత్నానికి పాల్పడడంతో 307 సెక్షన్ కింద వారిపై కేసు నమోదైందని తెలిపారు. హత్యయత్నం కేసు నమోదైన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు. ఈ ఘటన జరిగి నెల రోజులు గడుస్తున్న నేరస్తులను పోలీసులు అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. నేరాలను అదుపు చేయాల్సిన పోలీసులు హత్యాయత్నం చేసిన వారిని అరెస్టు చేయకుండా పరోక్షంగా నేరాలను ప్రోత్సహించినట్లు అవుతుందని అన్నారు. మంత్రి ఒత్తిడితోనే పోలీసులు నిందితులను అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. పోలీసులు ప్రజలకు అండగా ఉండి రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ను పరిరక్షించాలన్నారు. నేరస్తులను అరెస్టు చేసే విషయంలో మంత్రి జోక్యం విరమించుకోవాలన్నారు. వారం రోజుల్లో హత్యయత్నానికి పాల్పడిన దుండగులను పోలీసులు అరెస్టు చేయకుంటే పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కన్నె బోయిన వెంకటభిక్షం, వీరయ్య, మల్లయ్య, దశరథ, రమేష్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల వినూత్న నిరసన

నాంపల్లి, జూలై 16 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజు కొనసాగింది. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఒంటి కాలు మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పంచాయితీ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించి 11వ పిఆర్‌సిలో నిర్ణయించిన విధంగా బేసిక్ వేతనం చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రమాద భీమా సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల యూనియన్‌తో చర్యలు జరిపి సమస్యలు



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, యాదగిరి స్వామి, హరికృష్ణ, లక్ష్మయ్య, శంకర్, సైదులు, రామలింగం, ఎల్లమ్మ, పార్వతమ్మ, అరుణ, సులోచన, సరిత పాన్కు, బిక్కు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు అండగా బిజెపి పార్టీ

శాలిగౌరారం 16 ప్రభాతవార్త



పారిశుద్ధ్య కార్మికులకు అండగా బిజెపి పార్టీ ఉంటుందని తుంగతుర్తి నియోజక వర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ పారి శుద్ధ్య కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం మండల కమిటీ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు టిఫిన్ బైటకు కార్య క్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి పార్టీ అభివృద్ధి మండలం లోని వ్యాపారస్తులు, సంఘ సామాజిక సేవా కార్యకర్తలను కలిసి మోదీ 9 సంవత్సరాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్య క్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాపు రవి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, నియోజకవర్గ కో కన్వీనర్ వెంకన్న, మండల అధ్యక్షుడు జమ్ము రమేష్, మండల ప్రధాన కార్యదర్శి రాములు, బోడ రాజు, సయ్యద్, వెంకటేశ్వర్లు, యాదగిరి, శ్యాంసుందర్ రెడ్డి, వివిధ మండల పార్టీ అధ్యక్షులు సాగర్, సోమన్న, జిల్లా అధికార ప్రతినిధి దీనదయాళ్, బంగారు రాజు, బూత్ కమిటీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు

వార్త

# శివన్నగూడెం - గట్టుప్పల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

మర్రిగూడ, జూలై 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివన్నగూడెం నుండి గట్టుప్పల్ వరకు ధ్వంసమైన రోడ్డుకు వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని మునుగోడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి గోకుల రవీందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివన్నగూడ - గట్టుప్పల్ రోడ్డు ధ్వంసమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. ఎన్నికల కోసం తాత్కాలికంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టడంతో కొద్ది పాటి వర్షానికే రోడ్డు గుంతలమయంగా మారి అధ్వా న్నంగా తయారైందన్నారు. దుమ్ము, ధూళితో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. గుంతలమయంగా మారిన రోడ్డుతో ప్రమాదాలు చోటుచేసు కోవడంతో వాహన చోదకులు తీవ్ర గాయాల పాలవు తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి ప్రవీణ్, ఉపాధ్యక్షులు పాండు, చంద్రకాంత్, శంకర్, వంశీ, యాదగిరి, అనిల్, శంకర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నిడమనూరు, జూలై 16 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు సంభవించిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఓ పూరిల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని ముప్పారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన భాగం జగదీశ్వర్ అతని భార్య రూప కలిసి శనివారం రాత్రి ఇంటి ముందు ఆవరణలో నిద్రించారు. ఈ క్రమంలో ఇంటిలోని విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు లేచాయి. ఈ మంటలు ఉవ్వెత్తున ఎగిసి పడి పూరి గుడిసెకు అంటుకున్నాయి. చూస్తుండగానే ఈ మంటలు గుడిసె చుట్టూ వ్యాపించడంతో ఈ మంటలకు పూరి గుడిసె దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో దాచిన రూ. 3 వేలు నగదు, విద్యుత్ పరికరాలు, కలర్ టివి, ఫ్రిడ్జ్, బీరువా, వంట సామాగ్రి, ఆధార్ పత్రాలు, బ్యాంకు పుస్తకాలు, దుస్తులు తదితర సామాగ్రి, విలువైన వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి. సుమారు లక్ష రూపాయల మేరకు నష్టం వాటిల్లింది. ప్రమాదం జరిగిన సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి బయట నిద్రించడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వెంపటి గ్రామంలో ఘనంగా బోనాలు

తుంగతుర్తి 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఆదివారం ఆషాఢ మాసం పురస్కరించుకొని గ్రామంలో బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మహిళలు బోనాలను అందంగా అలం కరించుకొని బట్టుగూడు ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ, నాయకులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అవయవ దానంతో పునర్జన్మ : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**సూర్యాపేట, జూలై 16, ప్రభాతవార్త:** అవయవ దానంతో పునర్జన్మ పొందినట్లేనని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. తాను మరణిస్తూ మరొకరికి పునర్జన్మ ఇవ్వడం అంటే గొప్ప విషయమని ఆయన తెలిపారు. అటువంటి అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్పందన సేవా స్వచ్ఛంద సంస్థ అవయవ శరీర దాతల సంఘం ఆధ్వర్యంలో దివంగత వనమా వెంకట్రామయ్య గుప్తా, తండా వెంకటప్పయ్య గుప్తాల స్మారకార్థం ఏర్పాటు చేసిన సేవాంకిత సంస్మరణ సభకు మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గుండా రమేస్, కోటయ్య, పిచ్చిరెడ్డి, ఇరిగి కోటేశ్వరి తదితరులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యంఎల్‌సీ కోటిరెడ్డి, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సోమామ భరత్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, రాష్ట్ర బీఆర్‌ఎస్ కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పట్టణ అద్యక్షులు సవరాల సత్యనారాయణ, ఉప్పల ఆనంద్, బండారు రాజు, రాచర్ల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ అవయన దానం కోసం స్పందన స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. పట్టణంలో దివంగత వనమా వెంకట్రామయ్య గుప్తా, గుండా వెంకటప్పయ్య గుప్తాలు చేసిన సేవలకు గుర్తుగా వారి విగ్రహాల ఏర్పాటుతో పాటు ప్రధాన కూడళ్లకు వారి పేర్లను పెట్టనున్నట్లు మంత్రి జగదీష్‌రెడ్డి వెల్లడించారు.



# భూ తగాదలలో మామను హతమార్చిన అల్లుడు



సంఘటన స్థలంలోని మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ పరుశురాం,ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి





**పెద్దఅడిశర్లపల్లి,జూలై 16,ప్రభాతవార్త :** భు తగాదాలు,కుటుంబంలోని ఆర్థిక లావాదేవిల సమస్యల కారణంగా వ్యవసాయ పొలాల వద్ద ఒంటరిగా గొర్రెలను కాస్తున్న మామను అతి కిరాతకంగా అల్లుడు హత్య చేసిన సంఘటన నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో ఆదివారం నాడు చోటుచేసుకుంది,గుడిపల్లి పోలీసులు,బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం జక్కలి మారయ్య 60సం,కు ఇద్దరు కూతళ్లు,కుమారులు లేకపోవడంతో చిన్నా కూతురు లక్ష్మమ్మకు 10 సంవత్సరాల క్రితం గుర్రంపోడ్ మండలం తేరాటిగూడెంకు చెందిన బొబ్బిలి నారయణకు రెండు ఎకరాల పొలం కట్నం క్రింద ఇచ్చి వివాహం చేశాడు,ఇటీవల మామ పొలం అమ్మగా కొన్ని డబ్బులు రావడంతో మామ పేరు మీద ఉన్న భూమి విషయంలో వచ్చిన డబ్బుల విషయంలో మామతో తరుచు గొడవలు పడతు మామ మారయ్యను అల్లుడు వేదిస్తున్నాడు,శనివారం పోల్కంపల్లి గ్రామంలోని మారయ్య ఇంటికి వచ్చి డబ్బుల విషయంలో అత్త మంగమ్మతో భూమి అమ్మిన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి గొడవ చేశాడు,గొర్రెలు మేపేందుకు వెళ్లిన మామ మారయ్య వద్దకు వెళ్లి గొడవ పడి అతికిరాతకంగా హత్య చేశాడు, కత్తితో కళ్లలలో పొడవడంతో పాటు బండారాయితో తలపై,ముఖన్ని మొత్తం ఛిద్రవధం చేశాడు,రాత్రి వరకు ఇంటికి మారయ్య రాకపోవడంతో ఆదివారం ఉదయం వ్యవసాయ పోలాలలో శవంమై కనిపించాడు, నిందింతుడు గుర్రంపోడ్ పోలీసు స్టేషన్‌లో లోంగి పోగా, స్థానికంగా ఉన్న ప్రజలు గుడిపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే సీఐ,ఎస్‌ఐలు సంఘటన స్థలాన్నికి చోరుకొని మృతదేహన్ని పరిశీలించడంతో పాటు పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు.మృతున్ని బార్య మంగమ్మ పిర్యాదు మేరుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపల్లి ఎస్‌ఐ ఎ.రంజిత్‌రెడ్డి తెలిపారు.

# పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ సునీత



**రాజాపేట ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం జిరగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రభుత్వ విఫ్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తూ సన్మానం చేసి ఘనంగా స్వాగతం పలికి, కృతజ్ఞతలు చెప్పారు. రాజాపేట మండలం సింగారం గ్రామంలో హీల్ సొసైటీ ఆధ్వర్యం లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగారం గ్రామంతోపాటు పరిసరాల గ్రామాల వాసులు శిబిరాన్ని వినియోగించుకున్నారు. 487 మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈసీజీ 70 మంది, అల్ట్రా సౌండ్ 70, మెమోగ్రామ్ టెస్ట్ 28, పెప్సిమియర్ 56, ల్యాబ్ టెస్టులు 138 మంది నిర్వహించుకున్నారు. సుమారు రూ.10లక్షలు విలువైన వైద్య పరీక్షలను మందులను శిబిరంలో ప్రజలకు అందజేశారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లను ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సన్మానించి, కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం మొల్లగూడెం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ రవీందర్‌రెడ్డిని పరామర్శించిన గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. రాజాపేటలో పీహెచ్‌సీ సబ్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూడి భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు చింతల పూరి వెంకటరామిరెడ్డి, గొల్లపెల్లి రామ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, సర్పంచులు కర్ల కరుణాకర్‌రెడ్డి, గుంటి మధు సూదన్‌రెడ్డి గొడుగు రాజు, సింగారం గ్రామ శాఖ అధ్యక్షులు కొండ పాండరి, బోనాల వెంకటేష్, కర్ల భానుచందర్‌రెడ్డి, ఎంపీటీసీ పారుపల్లి సుమలత లక్ష్మారెడ్డి, జనపల్లి ప్రభాకర్‌రెడ్డి, ఆడేపు శ్రీశైలం, రైతుబంధు సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, యువజన విభాగము అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్,ఎర్రగోకుల జశ్వంత్, రేగు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో ప్రజలు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు.

# నాగరిక సమాజానికి విద్యనే గీటురాయి : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**సూర్యాపేట, జూలై 16, ప్రభాతవార్త:**

నాగరిక సమాజానికి విద్యనే గిటురాయి అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. దీపం చీకటిని పారద్రోలి వెలుగులు అందించిన చందంగానే విద్య మనిషి జీవితంలో వెలుగులు నింపుతుందని ఆయన స్పష్టం చేశారు. వర్ణ వ్యవస్త, కుల వ్యవస్త వంటి నిచ్చెన మెట్లతో బారదతదేశంలో ప్రజలను విద్యకు దూరం చేశారని ఆయన తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పెన్‌పహాడ్ మండలం అనాజీపురంలోని కందుకూరి లక్ష్మమ్మ పుల్లారెడ్డి మెమోరియల్ జెడ్‌పీ ఉన్నత పాఠశాలలో దివంగత కందుకూరి లక్ష్మమ్మ పుల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు కందుకూరి నిర్మల ప్రతాప్‌రెడ్డి, మేనల్లుడు మలిగిరెడ్డి సుధా అర్జున్‌రెడ్డిలు రూపొందించిన కళావేదికను మంత్రి జగదీష్‌రెడ్డి ఆదివారం ఉదయం ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కందుకూరి లక్ష్మమ్మ పుల్లారెడ్డి విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల హెడ్ మాస్టర్ నంగురి యుగందర్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో దాతలు కందు కూరి నిర్మల ప్రతాప్‌రెడ్డి, మలిగిరెడ్డి సుధాకర్‌రెడ్డి లతో పాటు ఉన్నత విద్య మండలి మాజీ డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌యంఎస్ చైర్మన్ తక్కెల్లపల్లి సుతీత తదితరులు పాల్గొన్నారు. అనం తరం జరిగిన సమావేశంలో మంత్రి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి నిరోదకులు ప్రజలను విద్యకు దూరం చేసిన ఫలితమే మనుషుల మద్యన అంతరాలు పెరిగి దేశం మీదకు శత్రు దేశాలు దండయాత్రలతో దేశాన్ని ఆక్రమించుకుని వందల ఏళ్ల పాలించారని ఆయన అన్నారు. ఇక్కడి పాఠశాలకు ఉచితంగా స్తలం ఇవ్వడంతో పాటు వారి వారి పూర్వీకుల జ్ఞాపకార్థం ఈ తరహా అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు కందుకూరి నిర్మల ప్రతాప్‌రెడ్డి, మలిగిరెడ్డి, సుధాఅర్జున్‌రెడ్డిలను ఆయన అభినందించారు.

# పిఎసిఎస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి వినతి అందజేసిన డైరెక్టర్లు

**మర్రిగూడ, జూలై 16 ప్రభాతవార్త :**

మర్రిగూడ పిఎసిఎస్ చైర్మన్‌పై మెజార్టీ డైరెక్టర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌ను తొలగించేందుకు గాను అవిశ్వాస తీర్మానాన్ని ప్రకటించాలని కోరుతూ ఏడుగురు సంఘ డైరెక్టర్లు డీసీవో రాజేందర్‌కరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

మర్రిగూడ పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలులో రూ. 45 లక్షల అవినీతి చోటుచేసుకుందని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. అవినీతిపై నిగ్గు తేల్చాలని రైతులు గత వారం రోజులుగా నిరహార దీక్షలు చేస్తున్నారు.

ఈ మేరకు ప్రాథమిక విచారణ చేసిన అధికారులు ఇంచార్జి సాయికుమార్‌ను సస్పెండ్ చేస్తూ చైర్మన్, సీఈవోలకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.

డీసీవో ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి విచారణ చేసి 45 మంది రైతుల వద్ద నుండి వాంగ్మూలం సేకరించారు.

సొసైటీలో జరుగుతున్న అవకత వకలపై చైర్మన్ పట్టించుకోవడం లేదని మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టి ఆయనను తొలగించాలని డీసీవోకు సభ్యులు సంతకాలతో కూడిన లెటర్‌ను అందజేశారు.

సొసైటీలో మొత్తం 12 మంది డైరెక్టర్లు ఉన్నారు. చైర్మన్‌పై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన వారిలో మలి రెడ్డి అనంతరెడ్డి, బాయికాడి ఏడుకొండలు, మహేశ్వరం మారెమ్మ, పగుడాల లింగయ్య, మామిడి యాదయ్య, చామకూర తేజశ్రీ, ఉప్పునూతల మల్లయ్యలు ఉన్నారు.